www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

Bhadradri news Telugu Daily

తెలుగు దిన పత్రిక

పేజీలు : 8 రూ.5.00 | ఎడిటర్ :చెంగపొంగు సైదులు | గౌరవ సంపాదకులు: నివాస్ బట్టు

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 201 బుధవారం 06 ఆగష్టు 2025

Published from: Khammam, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Karimnagar, Nalgonda, Mahabubnagar



ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు




మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు



## అసెంబ్లీలో చర్చ పెడితే ఎండగడతాం

కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్

లీకులు ఇచ్చి వార్తలు రాయించుకుంటున్నారు



## నాగారం భూదాన్ భూములపై విచారణ

విత్‌డ్రా చేసుకోవాలని పిటిషనర్‌ను ఎందుకు బెదిరిస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్

అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు.





రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీలో సీఎం, పీసీసీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం

హాజరుకానున్న రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి పార్టీల ఎంపీలు

ఢిల్లీకి చేరుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీసంఘాల ప్రతినిధులు

# నేడే కాంగ్రెస్ మహాధర్నా

హైదరాబాద్: రాష్ట్రంలో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 17న అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతికి పంపిన బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో భారీ ధర్నా తలపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, పలు బీసీసంఘాల నాయకులు మంగళవారం ఢిల్లీకి తరలివెళ్లారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సోమవారమే కార్యకర్తలతో కలిసి ప్రత్యేక రైలులో చర్లపల్లి నుంచి ఢిల్లీకి బయలుదేరారు. మహాధర్నాను ఉదయం 10:30 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభిస్తారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొంటారు. ఇండియా కూటమిలో భాగంగా ఉన్న డీఎంకే, వామపక్షాలు, శివసేన యూబీటీ, ఎన్సీపీ(ఎస్పీ), ఆర్‌జేడీ, సమాజ్‌వాదీ తదితర పార్టీల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించనున్నట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా సందేశం పంపాలని.. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనను జాతీయస్థాయి నమూనాగా మార్చాలన్న ఎజెండాతో తొలి నుంచీ పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ఈ ధర్నాను విజయవంతంగా నిర్వహించి దేశవ్యాప్తంగా ఒక సందేశాన్ని పంపాలన్న కృతనిశ్చయంతో ఉంది. 42% రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం పాస్‌చేసి పంపిన బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో 12 బీసీ సంఘాలు ఏప్రిల్ 2న జంతర్‌మంతర్‌లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇప్పుడు అదే బిల్లుల ఆమోదం కోసం ఆందోళనకు దిగుతున్నారు. సెప్టెంబరు 30లోపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల అమలు అంశం ఈ బిల్లుల ఆమోదంతో ముడిపడి ఉన్నందున కేంద్రం వెంటనే వాటికి పచ్చజెండా ఊపి రాష్ట్రంలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు పెంచేందుకు బాటలు వేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చిన సమయంలో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కులగణన చేపట్టడంతోపాటు, జనాభాకు తగ్గట్టు వాటా కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో దాన్ని ఆచరణలో పెట్టేపనిలో పార్టీ నిమగ్నమైంది. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో రాజకీయాంశంగా మార్చి అన్ని పార్టీలూ దీనిపైనే చర్చించేలా చేయగలిగింది. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ర్యాలీ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులు ఆమోదించాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్మును కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించిన సీఎం రేవంత్ ఈ నెల 7న అపాయింట్‌మెంట్ కోరారు. ఒకవేళ అపాయింట్‌మెంట్ రాకపోతే రాష్ట్రపతిభవన్ వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

**బీసీ సంఘాల మద్దతు**

కాంగ్రెస్ ధర్నాకు బీసీ సంఘాలు మద్దతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ప్రకటించారు. ఆయన మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లులకు ఆమోదం తెలపకుంటే తెలంగాణలో కేంద్రమంత్రుల పర్యటనలను అడ్డుకుంటామన్నారు.



## స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు

25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ

రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే యోచన

వయసుపైబడ్డ వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు- తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు- మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు.

## మరిన్ని సుంకాలు పెంచుతాం

**భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు**



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభం అవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

## బిజెపి వైపు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు

త్వరలోనే పార్టీలో చేరుతారని ప్రచారం



## నగరంలో మరోమారు భారీ వర్షం

బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్డు

## మునుగోడుకోసం అవసమైతే మళ్లీ రాజీనామా



మంత్రి పదవి ఇస్తే ప్రజలకు ఉపయోగ పడేది

పదవిని అడ్డం పెట్టుకుని పైరవీలు చేసే రకం కాను

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

## ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే



కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి

తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి

న్యూఢిల్లీ: మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు.

తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు- ఆయన తెలిపారు.

# నాగారం భూదాన్ భూములపై విచారణ



హైదరాబాద్: నాగారంలోని భూదాన్ భూములపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు ఉపసంహరించుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని పిటిషనర్ రాములు కోర్టుకు తెలిపారు. కానిస్టేబుల్ కోర్టు ముందు హాజరుకావాలని న్యాయమూర్తి గత విచారణ సందర్భంగా ఆదేశించారు. దీంతో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మంగళవారం న్యాయమూర్తి ఎదుట విచారణ హాజరయ్యారు. సీఐ వెంకటేశ్వర్లు
ఆదేశం మేరకు పిటిషనర్‌కు ఫోన్ చేశానని కానిస్టేబుల్ కోర్టుకు తెలిపారు. విలేజ్ హిస్టరీ రికార్డులో వివరాల నమోదు కోసం రాములుకు ఫోన్ చేసినట్లు- పేర్కొన్నారు. విత్‌డ్రా చేసుకోవాలని పిటిషనర్‌ను ఎందుకు బెదిరిస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఫిర్యాదులు మరోసారి రావొద్దని ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది.

# అసెంబ్లీలో చర్చ పెడితే ఎండగడతాం: కెటిఆర్



న్యూఢిల్లీ:కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్ మాత్రమే తప్ప అందులో ఏమీ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. 650 పేజీల పూర్తి నివేదిక ఎవరూ చదవక ముందే అడ్డమైన రోత వార్తలను రెండు పత్రికలు రాస్తున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 655 పేజీల కమిషన్ నివేదికను 60 పేజీలకు కుదించడంలోనే కాంగ్రెస్ భాగోతం అర్థమైందని విమర్శించారు. 600 పేజీల్లో వారికి ఇష్టమైనవి లేవు అని, ఆ 60 పేజీల్లో మాత్రమే వారికి ఇష్టమైనవి ఉన్నాయని, అందుకే వాటిని మాత్రమే బయటపెడుతున్నారని ఆరోపించారు. ఢిల్లీలో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశానికి కెటిఆర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరైంది. ఈ సమావేశంలో కెటిఆర్‌తో పాటు- రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్ పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీలో కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం నివేదికపై ప్రశ్నకు సమాధాన ఇస్తూ.. సాయంత్రం కమిషన్ రిపోర్ట్ వస్తే అర్ధరాత్రి ఆస్థాన మీడియాకు లీకులు ఇచ్చారని, తెల్లారి అబద్దాలను ప్రచారంలో పెట్టారని మండిపడ్డారు. దమ్ముంటే మొత్తం 655 పేజీల నివేదికను ప్రజల ముందు పెట్లాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా కెసిఆర్‌పై, బిఆర్ఎస్‌పై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని, అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా తమను అసెంబ్లీలో మాట్లాడనిస్తే ప్రభుత్వంతో ఫుట్‌బాల్ ఆడుకుంటామని అన్నారు. అసెంబ్లీలో తమ మైకులు కట్ చేయకుండా తమను మాట్లాడిస్తే ఎవరు నిజం చెబుతున్నారు... ఎవరు అబద్ధం చెపుతున్నారో తెలిసిపోతుందని, కాంగ్రెస్ పార్టీకి దమ్ముందా.. అంటూ కెటిఆర్ సవాల్ విసిరారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్

### బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు



పెద్దపల్లి: కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బిజెపి చెబుతుందన్నారు. సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందన్నారు. నిజాయితీగా,చిత్తశుద్ధితో విచారణ జరగాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బిసి జాబితాలో ముస్లింలను కలపొద్దని కాంగ్రెస్ ను కోరారు. కాంగ్రెస్ కు బిసిలపై ప్రేమ ఉంటే మహేశ్వర్ గౌడ్ ముఖ్యమంత్రిని చేయాలని రాంచందర్ రావు పలుమార్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

# బిజెపి వైపు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు

### త్వరలోనే పార్టీలో చేరుతారని ప్రచారం

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ పార్టీకి మరో సంక్షోభం వచ్చి పడింది. ఆ పార్టీకి చెందిన పది మంది మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. వీరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్లు- సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో చిక్కిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి కూడా పార్టీలో బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అదే విధంగా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కీలక నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్లు- సమాచారం. ఈ నెల 9న నలుగురు మాజీ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బీజేపీ కీలక నేతల బీఎల్ సంతోష్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనేందుకు రెడీ అయిపోయారని సమాచారం. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నట్లు- తెలుస్తోంది. రెండో దఫాలో మరో ఆరుగురు బీజేపీలో చేరుతారని సమాచారం.
అయితే బీజేపీతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో పాల్గొన్న నేతలంతా బీఎల్ సంతోష్‌తో మంతనాలు సాగించినట్టు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యేతో
పాటు- మరో ఇద్దరు కీలక నేతలు కారు దిగుతారని సమాచారం.

# స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు



విశాఖపట్నం: రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు.
ఏటీ-ఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు- పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు- తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు- మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు- చెప్పారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్దులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు- తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు- తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు-, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు- ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరకులు అందజేస్తున్నామని చెప్పారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30 వరకు ఇంటివద్దే అందిస్తున్నామని వివరించారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకు సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లాం. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి ఫేజ్-2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించాం. ఫేజ్-3లో సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటాం. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు- మా దృష్టికి వచ్చింది.



# నగరంలో మరోమారు భారీ వర్షం

### బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్లు

హైదరాబాద్,: హైదరాబాద్ నగరంలో పలు చోట్ల మరోమారు భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్ లో రోడ్డు కుంగింది. అకస్మాత్తుగా రోడ్డు కుంగడంతో అటుగా వస్తున్న నీటి ట్యాంకర్ అందులో పడిపోయింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌తోపాటు- క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు చెబుతున్నారు. కుంగిన చోట రోడ్డు కింద నాలా పైప్‌లైన్ ఉన్నట్లు- గుర్తించారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాన్ని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌తో పాటు రోడ్డు కుంగింది. దీంతో రహదారిపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అదే రహదారిపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఫలితంగా స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది.

# మునుగోడుకోసం అవసమైతే మళ్లీ రాజీనామా




నల్లగొండ: కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని.. అవసరమైతే మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాల నుకుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.
నేను ప్రభుత్వానికి ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని మాట్లాడుతున్నానని అంటున్నారు. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం చెప్పినా కూడా మునుగోడు ప్రజల కోసం ఇక్కడ నుండే పోటీ- చేశానని చెప్పారు. పదవిని అడ్డుపెట్టుకుని కోట్లు సంపాదించే వాడికి పదవి కావాలి కానీ.. నాలాంటి వారికి ప్రజలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. ఆ తర్వాత ఎంపీ ఎన్నికల సమయంలోనూ అలాంటి హామీనే ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు గుర్తు చేశారు. పదవి ఇస్తారా.. ఇవ్వరా అనేది మీ ఇష్టం.. సీనియర్ నేతనే కాబట్టి మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదంటూ మనసులో ఉన్నది చెప్పానని అన్నారు.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

డెహ్రాడూన్:ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20-25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు-న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎస్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు- సమాచారం.
ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు- తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామికి ఫోన్
చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామితో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం
6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు. ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్-టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళుతుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి టెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు-చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు-కుపోయాయి.
అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ-మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు-ంటారు. ఇక 5 సెంటీ-మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు-వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

హైదరాబాద్: పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం - విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

### తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ

న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు- స్వీకరిస్తుంది.

# లచ్చమ్మ గూడెం గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం





**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 5, (భద్రాద్రి న్యూస్) :-**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి 33/11 సబ్ స్టేషన్ ని ప్రారంభించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. లో ఓల్టేజ్ సమస్య లేకుండా నియోజకవర్గ వ్యాప్తంగా మరో పది సబ్ స్టేషన్లు తీసుకురావడానికి ప్రపోసల్స్ పంపించాం. నల్గొండ జిల్లాలోమునుగోడు నియోజకవర్గం చాలా వెనుకబడి ఉంది. మునుగోడు నియోజకవర్గాన్ని అని రంగాలలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నాపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైన ఉంది. మా ఇద్దరి పార్టీలు వేరైనా అభివృద్ధి మా ప్రధాన అజెండా. నేను మాట్లాడితే మంత్రి పదవి రాలేదు కాబట్టే మాట్లాడుతున్నారని కొందరు అంటున్నారు. మంత్రి పదవి కావాలనుకుంటే నేను ఎల్బీనగర్ నుండి పోటీ చేసేవాణ్ణి. కానీ మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే నేను ఇక్కడినుండి పోటీ చేశాను.

పదవుల వెనకాల పాకులాడాల్సిన అవసరం నాకు లేదు. అదృష్టం ఉండి నాకు పదవి వస్తే అది మునుగోడు నియోజకవర్గ ప్రజలకు మేలు. రాజకీయాలు అడ్డం పెట్టుకొని వచ్చి వేలకోట్ల రూపాయలు దోచుకునే వారికి పదవులు కావాలి.

రాజ్ గోపాల్ రెడ్డికి ప్రజలు కావాలి, ప్రజల సంక్షేమం కావాలి, ప్రజల అభివృద్ధి కావాలి. మన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. ఇస్తారా? ఇవ్వరా? అనేది మీ ఇష్టం. ఇతర పార్టీల నుండి నిన్న మొన్న వచ్చిన జూనియర్లకు ఇచ్చారు. పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉన్నాను, ఎంపీని గెలిపించమంటే గెలిపించాను. మీకు ఇవ్వాలనిపిస్తే ఇవ్వండి.

అంతేకానీ ఇస్తారా, ఇవ్వరా మీ ఇష్టం, నేను మాత్రం పదవుల కోసం ఇంటికి వెళ్లి కాళ్లు పట్టుకొని బ్రతిమిలాడే రకం కాదు. నాకు కావాల్సింది ప్రజలు, వాళ్ళ బాగోగులు, వాళ్ళ అభివృద్ధి. ప్రజల మధ్యనే ఉంటా, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా, అవసరమైతే వాళ్ల కోసం పోరాటం చేస్థా, త్యాగం చేస్తా, త్యాగమైనా, పోరాటమైనా, ప్రజల మంచి కోసమే చేస్తా. ప్రజలు తలదించుకునే పని చేయను. రాజగోపాల్ రెడ్డి మా ఎమ్మెల్యే అని తల ఎత్తుకునేలానే నేను ఉంటా.

నియోజకవర్గంలో అభివృద్ధి చేయాల్సింది చాలా ఉంది. ఎన్ని రకాలుగా అభివృద్ధి చేయాల్నో అధికారులతో సమీక్ష లు నిర్వహించి ముందుకు వెళ్తున్నాం.

మునుగోడు ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయి. వాళ్ల కష్టాలు పోయే రోజులు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల వల్ల నిజమైన లబ్ధిదారులకు కొందరికి ఇండ్లు రాలేదు. ఇండ్లు రాని వాళ్ళు ఎవరు కూడా బాధ పడొద్దు. ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత నాది. 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. మన నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇల్లులు కడుతున్నాం. ఇది గొప్ప విషయం. పదేళ్లలో కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. మన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుంది. టిఆర్ఎస్ పాలనలో రేషన్ బియ్యం ఎవరు తినలేని పరిస్థితి.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్నబియ్యంతో పేదవాళ్ల కడుపు నింపుతున్నాం.

10 సంవత్సరాలలో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే, ఒకవైపు ఆర్థిక పరిస్థితిని చక్క దిద్దుతూ, మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్న బియ్యం, రైతులకు

రుణమాఫీ, రైతు భరోసా ఇస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.

కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ, ఇది పేదల రాజ్యం. ఈ ప్రజా పాలనలో పేదలందరికీ న్యాయం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, గ్రామశాఖ రామోజు కుమార్,రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య,

మండల నాయకులు పగిళ్ల శేఖర్,జక్కలి విక్రమ్, లచ్చుమ్మ గూడెం గ్రామస్తులు

శంకర్ రెడ్డి, కాశయ్య, యాదయ్య, జగన్ రెడ్డి, శంకర్ రెడ్డి, రవీందర్, శంకర్, బిక్షం, జంగయ్య, మహేష్, శేఖర్, మరియు మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగపూర్ సైన్స్ ఒలింపియాడ్ లో 'హార్వెస్ట్'కు బంగారు పతకం



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 5( భద్రాద్రి న్యూస్):-**

ఇంటర్నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ వారు నిర్వహించిన పోటీలలో హార్వెస్ట్ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని గోల్డ్ మెడల్ తోపాటు సిల్వర్ మరియు బ్రాంజ్ మెడల్స్ను సాధించడం జరిగిందనిహార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం 'మంగళవారం' ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ఆర్. పార్వతీ రెడ్డి మాట్లాడుతూ విఎన్ జె ఎస్ ఓ -2025 సింగపూర్ వారు ఫిబ్రవరి నెలలో నిర్వహించినఅంతర్జాతీయ సైన్స్ కాంపిటీషన్స్ ( వార్ ) కు తమ పాఠశాల నుండి 7 నుండి 10వ తరగతి వరకుగల 130 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా మొత్తం 21 మంది విద్యార్థులు వివిధమెడల్స్ ను సాధించగా జి. వెంకట ఉదయ్ రెడ్డి (9వ తరగతి) గోల్డ్ మెడల్ కైవసం చేసుకోగా,వై. నిరుపమ్ (8వ తరగతి) మరియు జి. విహాన్ ప్రతీక్ (8వ తరగతి) సిల్వర్ మెడల్ను అందుకోవడంజరిగిందన్నారు. మిగిలిన 18మంది విద్యార్థినీ, విద్యార్థులు బ్రాంజ్ మెడల్స్ సాధించడంఅభినందనీయమన్నారు.విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థినీ,విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి, ముఖ్యంగా ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెప్ ఇంచార్జ్ జి.ఉమా మహేశ్వర రావు,కె.నాగరాజులతోపాటు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నిలిపివేయాలని ములుగు ఆర్డిఓకి బిఆర్ఎస్ నాయకులు వినతి



**ములుగు ,ఆగస్టు 5 (భద్రాద్రి న్యూస్):-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన ఇసుక లారీలను వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం వాజేడు మండలాలకు ఇసుక లారీల వల్ల త్రీవర నష్టం వాటిల్లుతుందని ఇసుక లారీల వల్ల రోడ్లు గుంతల మాయమై మూడు నెలలుగా భద్రాచలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకుండా పోయిందని వినతి పత్రంలో పేర్కొన్నారు .ముఖ్యంగా ఈ ప్రాంత వాసులు గర్భిణీ స్త్రీలు విద్యార్థులు ప్రజలు భద్రాచలానికి రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే భద్రాది కొత్తగూడెం జిల్లా నుండి వస్తున్న ఇసుక లారీలను ఈ వైపు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నిత్యం వందల

లాది లారీలు ఈ రహదారి నుండి హైదరాబాద్ పట్టణానికి వెళ్తున్నాయని ఇప్పటికే పాడైపోయిన రోడ్లు పెద్ద పెద్ద గుంతల మాయమై పనికిరాకుండా పోతుందని వంతెనలు సైతం ధ్వంసం అయిపోయాయని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముడుంబా శ్రీనివాస్, అధికార ప్రతినిధి దర్ర దామోదర్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రమా మేలుకో మత్తుని కాదు జీవితాన్ని ఎంచుకో సామాజిక అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 5, (భద్రాద్రి న్యూస్):-**

సామాజిక అవగాహన ప్రయత్నంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం యజ్ఞ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన గోడ పత్రికను యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ( రెవిన్యూ) శ్రీ జి వీరారెడ్డి గారిచే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వల్ల మీ జీవితాలే కాదు, మీ కుటుంబాలు కూడా నాశనం అవుతాయి అని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు రాబోయే రోజుల్లో సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలను చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాలెం వెంకటేష్, యాట మహేందర్, పంతంగి రంజిత్ కుమార్, ఎర్రబోయిన శ్రీను, ఉదయ్ కిరణ్, భూమిక తదితరులు పాల్గొన్నారు.

# కనబడటం లేదు

## ఆచూకీ తెలుపగలరు..

**పేరు: రాపోలు వెంకన్న జెపిఎ పులిచింతల**
**తండ్రి: రాపోలు వీరస్వామి**
**తప్పిపోయిన స్థలం పులిచింతల (హెచ్ ఈ ఎస్ ప్లాంట్)** (HES PLANT)**చింతలపాలెం మండలం సూర్యాపేట జిల్లా.**
**సాంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8639507270, 9505948534**
**ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.**



# మేమెంతో మాకంత వాటా దక్కాలి



ా-బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్.

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 5, (భద్రాద్రి న్యూస్) :-**

బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లోని పుట్టపాక గ్రామంలో ఈ నెల 7వ తేదీన గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన అఖిలభారత 10 వ జాతీయ ఓబిసి మహాసభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా తక్షణమే బీసీ కులగణన నిర్వహించి, జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 42% బీసీల రిజర్వేషన్ల బిల్లును తక్షణమే 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీన గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో అఖిలభారత పదవ జాతీయ ఓబిసి మహాసభను ఏర్పాటు చేశామని, ఈ మహాసభను ఓబీసీలు అంతా కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు గజం శ్రీకాంత్, జోకు చిరంజీవి, రావిరాల లోకేష్, కర్నాటి యాదగిరి, వంగూరి సాయి, జోకు శ్రీకాంత్, నడికుడి నాగరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక గ్రామంలోని చేనేత చీర తెలంగాణ రాష్ట్ర కొండ బాబూజీ అవార్డు కు ఎంపిక

-చేనేత సామల భాస్కర్

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 5, (భద్రాద్రి న్యూస్) :-**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో సామల భాస్కర్ తయారు చేసిన చేనేత చీర తెలంగాణ రాష్ట్ర కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక అయినది. అవార్డుకు ఎంపికైన చీర పేరు గాడెస్ ఆఫ్ పీకాక్ ఇక్కత్ హ్యాండ్లూమ్ సారీ (Goddess of peacock Ikkath Handloom Satin saree) మార్కెట్లో తయారయ్యే సాధారణ చీరలు అమ్మకాలు సరిగా లేక చేనేత కళాకారుల జీవనోపాధి క్లిష్టంగా మారినది. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని తయారయ్యే చీరలు వినూత్నంగా ఉండాలనే ఆలోచనతో నెమలి దేవత గల డిజైన్ ను రూపొందించారు. ఈయొక్క చీర కొంగు 1000 మెట్లతో మరియు బాడీ డిజైన్ 450 మెట్లతో గ్రాఫ్ ను రూపొందించి, నిలువు డిజైన్ సాదా, పేక డిజైన్ 3డి ఎఫెక్ట్ మాదిరిగా కనిపించే విధంగా నాలుగు అచ్చులతో రెండున్నర కొలుకులతో బాడీ డిజైన్, కొలికినరతో కొంగు వెప్ప డిజైన్ తో టస్సారు, ఎల్లో, బ్రౌన్, గ్రీన్, రాయల్ బ్లూ, రెడ్, బ్లాకు ఏడు రంగులతో అద్దకం చేసి స్పెషల్ గా చీర తయారు చేశారు.

వినూత్నంగా తయారు చేసిన చేనేత చీరకు నైపుణ్యాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు ప్రకటించినందుకు, ఇచ్చే అవార్డుతో కళకు గుర్తింపునిస్తూ, మార్కెటింగ్ ఎక్కువగా జరుగుటకు ఊతమిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సామల భాస్కర్ గారు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## జనగాం ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణి


**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 5, ( భద్రాద్రి న్యూస్) :-**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామ పంచాయతీలో నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శివం చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా జనగాం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సాదు శివ కుమార్ మాట్లాడుతూ నా వంతుగా పేద విద్యార్థులకు తోచిన సహాయం చేస్తూన్నావు. విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థానంలోకి వెళ్లి మీరు కూడా గ్రామానికి తోచిన సహాయ సహకారాలు అందించాలి అని కోరారు. నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీసెస్ టి. ఓ గిరిబాబు మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగు నీటి పైన అవగాహన కల్పించారు. ఆరోగ్యావంతమైన మనిషి రోజుకు 3-5లీటర్స్ వాటర్ తాగాలి. వాటర్ త్రాగక పోవడం వల్ల కిడ్నీస్ లో రాళ్లు వస్తాయి. అలా అనేక రకాల రోగాల బారిన పాడుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కామేపల్లి,ఆగష్టు 5(భద్రాద్రి న్యూస్):-**



పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని కామేపల్లి ఎంపీడీవో జి రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన గోవింద్రాల గ్రామ పంచాయతీ లో ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.సీజనల్ లో వచ్చే వ్యాధులను దరిచేరనీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేసేందుకు పంచాయతీ సెక్రటరీలు పారిశుధ్య పనులను గ్రామాలో యుద్ధ ప్రాతిపధికన చేసేందుకు ప్రతి గురువారం గ్రామంలో దోమలను దురవాసనలు రాకుండా శానిటేజరీ చేయాలని తగు చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలిపారు.ఇళ్ల ముందు చెత్త చెదారం వేయవద్దని అన్నారు.రహదారుల పై పశు వులను కట్టేయటం వలన అనేక ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత గా తీసుకోవాలని తెలిపారు. మండలంలో పారిశుద్ధం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళ్లాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో.పంచాయతీ సెక్రటరీలు వినయ్.బి. వసంత.ఆర్.నరసింహ. మల్టీ పర్పస్ వర్కర్ మండల యూనియన్ అధ్యక్షుడు మేకల మల్లికార్జునరావు మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంజులను మానవత్వంతో ఆదుకోండి

**కల్పనా చౌదరికొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం**

**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 5 (భద్రాద్రి న్యూస్):-**



తెలంగాణ ఆత్మ గౌరవాన్ని చాటుతూ తనదైన శైలిలో మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పిడిఎస్యు నాయకురాలు మంజులను తెలంగాణ ప్రజలు మానవత్వంతో ఆదుకోవాలని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పేర్కొన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో అనారోగ్యంతో మంచం పట్టిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు మంజులను ఆమె పరామర్శించి రూ .5000 ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎంతో చైతన్యవంతంగా విద్యార్థుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తూ మరొక పక్క స్వరాష్ట్రం కోసం నిడదించిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో మంజుల ఒక ప్రత్యేక పాత్ర పోషించిందని అన్నారు. ప్రస్తుతం ఆమె హృదయ కోశ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక మంచాన పడి ఆవేదన చెందుతుంది అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు కళాకారులు మేధావులు మానవత్వం గల మనుషులు ఆమెకు ఆర్థిక చేయూతనిచ్చి ప్రాణ బిక్ష పెట్టాలని ప్రాదేపడ్డారు. ప్రస్తుతం మంజుల భర్త కొండ జంపన్న ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఖర్చు పెట్టారని మెరుగైన వైద్య చికిత్సల కోసం ఆర్థిక స్తోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేసిన మంజుల దీనస్థితిని గమనించి ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు మానవత్వంతో ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకొని కొల్లి ఫౌండేషన్ ద్వారా తనకు తోచిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఫౌండేషన్ సభ్యులు గుగులోతు రుప్లా నాయక్, పాల్గొన్నారు.

# పాఠశాలలో బోర్ మంజూరు చేయించిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 5 (భద్రాద్రి న్యూస్):-**



స్థానిక జూబ్లీ పుర ప్రాథమిక పాఠశాల నందు గౌరవ మంత్రి తుమ్మల సహకారంతో 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం బోర్ వెల్ మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. జూబ్లీ పుర ప్రాథమిక పాఠశాల నందు గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా బోర్ వెల్ పూడిపోయినది. తదనంతరం మరమ్మతులు చేపించగా తరచు నీరు రాక ఇబ్బంది పడుతున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు , సిబ్బంది కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా వారు అట్టి సమస్యను మేయర్ , మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే బోర్వెల్ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం మున్సిపల్ సాధారణ నిధులతో బోర్వెల్ పనులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మంత్రి కి ,మేయర్ కి కమిషనర్ కి, కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, అధ్యాపకులు భాస్కర్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర కాంగ్రెస్ ఓ బి సి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, తుపాకుల మధు, మరాటి భీరేష్, ఎమ్మె రామకృష్ణ, భైరోజు సంతోష్, కాంట్రాక్టర్ రమేష్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య పట్టణ నూతన కమిటీ ఎన్నిక

**వర్కింగ్ ప్రెసిడెంటుగా పుట్టి భాగ్యలక్ష్మి, అధ్యక్షురాలిగా పైడిపల్లి లక్ష్మి ఎన్నిక ప్రధాన కార్యదర్శిగా షాహీన్ సమాఖ్య తీర్మానాలపై ఉద్యమిస్తాం : మహిళాసమాఖ్య**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 (భద్రాద్రి న్యూస్)**







:-భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) కొత్తగూడెం పట్టణ శాఖ నూతన కౌన్సిల్ ఏర్పాటైంది. ఇటీవల జరిగిన పట్టణ మూడో మహాసభలో మహాసభ ప్రతినిధులు ఎన్నికున్న నూతన కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగింది. కౌన్సిల్ సభ్యులు నూతన ఆఫీస్, కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. సమాఖ్య కొత్తగూడెం పట్టణ గౌరవ అధ్యక్షురాలిగా మనుబోతుల శైలజ, వర్కింగ్ ప్రసిడెంటుగా పుట్టి భాగ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలిగా 21వ వార్డుకు చెందిన పైడిపల్లి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రామవరంకు చెందిన షేక్ షాహీన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పొలమూరి ధనలక్ష్మి, గుమ్మడిల్లి కళ్యాణి, మూర్ధం కళ్యాణి, పోలోజు రమాదేవి, సహాయ కార్యదర్శులుగా మదం విజయలక్ష్మి, కాటారి అరుణ, తాళ్లకుల నాగమణి, సాయిని సుజాత, షమీమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్ డి కైసర్, కోశాధికారిగా షాహేరా బేగం తోపాటు మరో 21 మందిని కార్యవర్గ సభ్యులుగా 63 మందితో కూడిన కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మ, అధ్యక్షురాలు పైడిపల్లి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి షాహీన్ మాట్లాడుతూ పట్టణ మహాసభలో మహాసభలో పలు తీర్మాణాలకు ప్రతినిధులు ఆమోదం తెలిపారని, ప్రధానంగా అన్నిరంగాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు, మహిళా చట్టాలకు రక్షణ, మహాలక్ష్మి పథకాల పూర్తి స్థాయి అమలు, బిసి రిజర్వేషన్, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వేధింపులు, పురుషులతో సమానంగా శ్రామిక మహిళలకు వేతనాల అమలుకోసం మిలిటెంట్

# పాలస్తీనా సంఘీభావ సదస్సు, ర్యాలీ జయప్రదం చేయండి ఎస్జిపిఏటి వినతి




**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 5 (భద్రాద్రి న్యూస్):-**

ఈనెల ఏడున పాలస్తీనాకు సంఘీభావం గా భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సదస్సు,పెవిలియన్ గ్రౌండ్స్ నుండి జరిగే ర్యాలీలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలనిఎస్జీపిఏటి విజ్ఞప్తి చేసింది. మంగళవారం నాడు కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)ముఖ్యకార్యకర్తల సమావేశంపాలస్తీనా సంఘీభావ బ్యానర్,కరపత్రాలు ప్రదర్శించారు. పాలస్తీనా పౌరసమాజం పై, ముఖ్యం గా చిన్నారులపై ఇజ్రాయెల్ సాగిస్తున్న పాశవిక మారణకాండను సకల మానవాళి గర్హించాలని ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ కోరారు. కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, పి. కోటేశ్వరరావు,తాతారాఘవయ్య, సంఘబాధ్యులు భాస్కరాచారి,పెదమళ్ళసత్యనారాయణ, వీరభద్రరావు, ప్రసాదరావు, బెల్లం రాధాకృష్ణ,రామనర్సయ్య,హమీద్, హుస్సేన్, ఎల్విరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలి

**సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఖండిస్తున్నాం**

**గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టొద్దు**

**బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 5( భద్రాద్రి న్యూస్):-**




ఎస్టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు మరికొంతమంది కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాన్ని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరోసారి గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి వైరాన్ని పెంచే విధంగా పాలకులు చేస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మంత్రులకు, ముఖ్యమంత్రికి, రాజకీయ గురువు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలియకుండా తెల్లం వెంకట్రావ్ పిటిషన్ వేయగలడా అని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంకట్రావ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత వారిని విస్మరిస్తోందన్నారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా నామమాత్రపు పదవులిచ్చి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లగచర్ల ఘటనను మనసులో పెట్టుకుని రేవంత్రెడ్డి కావాలనే లంబాడీలపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. వెంటనే తెల్లం వెంకట్రావ్పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బంజారా సీనియర్ నాయకులు బాణోత్ కిషన్ నాయక్, అడ్వకేట్ జెఏసి నాయకులు ధరావత్ వీరన్న నాయక్, ధరావత్ ప్రసాద్ నాయక్, జర్పుల బాలకృష్ణ నాయక్, బాణోత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూములను పరిరక్షించాలి

**ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్, కోశాధికారి నస్రీన్**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 5 (భద్రాద్రి న్యూస్):-**




ఖమ్మంలోని వెలుగుమట్ల శివారు గొల్లగూడెం గ్రామ పరిధిలో ఈద్గా, ఖబరస్తాన్తో పాటు వీటిపక్కనున్న సర్వే నెంబర్ 431, 432, 425 సర్వే నెంబర్లలోని సుమారు 350 కోట్ల విలువ చేసే వక్ఫ్ భూమిని కొంతమంది ప్రయివేట్ భూమిగా చూపిస్తూ జిల్లా అధికారుల అండతో కాజేస్తున్నారని ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్, కోశాధికారి నస్రీన్ ఆరోపించారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్తాఫానగర్లో సర్వే నెంబర్ 481, 482, 483, 484, 485లలో సుమారు 15 ఎకరాల 24 కుంటల భూమి ఉందని, వీటికి సంబంధించిన ముతవల్లీలు, వారి వంశీకులు కలిసి అక్రమంగా అమ్ముకున్నారని తెలిపారు. అలాగే వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం పరిధిలో మొత్తం 72.29 కుంటల భూమి ఉందని తెలిపారు. ఈ భూములలో ముస్లింల ప్రార్ధనా స్థలం, ఖబరస్తాన్ ఉఆన్నయని, వీటికి ఎలాంటి నష్టం జరిగినా ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూలోని 431 సర్వే నెంబర్ సుమారు 12 ఎకరాల 34 కుంటల భూమి ఉందని, దీనిలో 4 ఎకరాల 11కుంటల భూమిని వక్ఫ్ భూమి కాదని వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఎన్ఓసి ఆర్డర్ రాసి ఇచ్చారని చెప్పి అమ్మేందుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ ఇన్స్పెక్టర్ కన నైగలతో సర్వే నెంబర్ 425లో ఓ బిల్డర్ భవనాన్ని నిర్మించారని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్కు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్కు ఆధారాలు సమర్పించామని తెలిపారు. వెంటనే ఈ భూమిని ఆక్రమణ దారుల నుండి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో నసీమా ఆర్సి, తరుణం ఫాతిమా, రఫియా, జరీనా, అనీఫా, ఆఫ్రిన్, మెహ్రాజ్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సి.బి.ఎస్.ఇ క్లస్టర్ గేమ్స్ టేబుల్ టెన్నీస్ పోటీలలో 'హార్వెస్ట్' కు కాంస్య పతకం

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 5( భద్రాద్రి న్యూస్):-**



సి.బి.ఎస్.ఇ క్లస్టర్ గేమ్స్ వారు 'హైదరాబాద్' లో నిర్వహించిన టేబుల్ టెన్నీస్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని కాంస్య పతకం సాధించినట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం 'మంగళవారం' ఒక ప్రకటనలో తెలిపారు.గత నెల 30వ తారీఖు నుండి ఈనెల 2వ తారీఖు వరకు సి.బి.ఎస్.ఇ క్లస్టర్ గేమ్స్ హైదరాబాద్కూకట్ పల్లిలోని మెరెడియన్ స్కూల్ లో జరిగిన టేబుల్ టెన్నీస్ పోటీలకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లోని 40 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా అండర్-17 బాలుర విభాగంలో తమ విద్యార్థులు మోహిత్ కృష్ణ, మహ్మద్ అనాస్, ఎ. ఉజ్జ్వల్ కాంస్య పతకం సాధించడం అభినందనీయమన్నారు. మంగళవారం 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ గారు, ప్రిన్సిపల్ఆర్. పార్వతి రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందించ డానికి చదువుతోపాటు ఇతర క్రీడాంశాలకు కూడా తగిన ప్రాధాన్యాన్ని ఇస్తూ జాతీయ మరియు అంతర్జాతీయవేదికలపై హార్వెస్ట్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను నిలిపేలా వారికి ప్రత్యేక శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేసి అనుభవజ్ఞులైన శిక్షకులచే శిక్షణ ఇప్పించడం వల్లనే వెళ్ళిన ప్రతీచోట పతకాలు సాధించడంవిద్యార్థులను విజేతలుగా నిలపడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పతకాలను సాధించినవిద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. వీరికి శిక్షణఇచ్చిన టేబుల్ టెన్నీస్ కోచ్ అలీని అభినందించారు.

# ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 5 (భద్రాద్రి న్యూస్):-**



ఎగ్జిక్యూటీవ్ కమిటీకి సంబంధం లేని వ్యక్తిని సంస్థ ట్రెజరర్గా నియమించి ఖాతాను ఓపెన్ చేసి ఐదేళ్లుగా మోసం చేస్తున్న ది గాడ్ థెరిస్సా మహిళా మండలి అధ్యక్షురాలు ప్రెసిడెంట్ ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలని మహిళా మండలి సభ్యురాలు నాగరాణి, ఉమ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థలో జరుగుతున్న మోసాలపై తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి, జిల్లాలోని డిఏపిసియుకు, కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, ఈ కేసును ఇల్లందు సిఐకి బదిలీ చేశారని తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఇప్పుడు సంస్థకు ఎన్నికలు నిర్వహిస్తామంటూ కార్యవర్గ సభ్యులకు తెలియకుండా ప్రెసిడెంట్ ఏకపక్ష నిర్ణయంతో ఎన్నికల నోటీసులను జారీ చేశారని పేర్కొన్నారు. సంస్థలో జరుగుతున్న అన్యాయాలు, ఆర్థిక లావాదేవీలకు మణుగూరు ప్రాజెక్టు మేనేజర్ సాగర్ రెడ్డి, ఖమ్మం డిపిఎం సత్యకుమార్ అండదండలున్నట్లు ఆరోపించారు. ఫోర్జరీ సంతకం చేశానని తప్పును అంగీకరించి లెటర్ రాసి ఇచ్చి ఖతీజాబేగం ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హురాలని తెలిపారు. వెంటనే ఆమెపైనా, ఆమెకు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో సంస్థ సభ్యులు పద్మ, రాణి, రమ, లక్ష్మీ , సంజన తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 05 (భద్రాద్రి న్యూస్) :-**



సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల,గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన 33/11, సబ్ స్టేషన్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఎక్కడ కూడా విద్యుత్ శక్తి ఇబ్బందులు ఉండకుండా అవసరం ఉన్నన్ని సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామని,విద్యుత్ వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా లోవోల్టేజ్ లేకుండా పూర్తిగా అభివృద్ధి చేస్తామని పత్రికాముఖంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సుర్వి రాజు,ప్రస్తుత గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని దిలీప్,మోగుదాల నరేష్,దాల గణేష్,కే సాని రాజు,సుర్వి ముత్యాలు,సుర్వి రాములు,సప్పిడి సుఖేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# మరో ఐదు ఐటీ కంపెనీలు.. భూములు కేటాయింపు..

**రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు**

ఏపీ: పెట్టుబడులు పెట్టేందుకు మరో ఐదు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ప్రభుత్వం వీటికి భూములు కేటాయించింది. ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఐదు ఐటీ సంస్థలు కూడా విశాఖ కేంద్రంగా పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ఐదు ఐటీ కంపెనీలు రానున్నాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి. తాజాగా మరో ఐదు ఐటీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఐదు కంపెనీలు కూడా



విశాఖపట్నంలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించగా.. తాజాగా వీటికి ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్స్ బోర్డులో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదు ఐటీ కంపెనీలకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ.19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.

సిఫీ ఇన్ఫినిటీ స్పేషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ.1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఇక ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్-2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ.4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు.

పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ.1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ.1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

## కొడుకుగా ఆ వెలితి.. తండ్రిగా తీర్చేసుకున్నాడు..



ఏపీ: మంత్రి నారా లోకేష్ తన భార్య బ్రాహ్మణితో కలిసి కొడుకు దేవాంష్ చదువుతున్న స్కూల్‌కు వెళ్లారు. అక్కడ పేరెంట్-టీచర్ మీటింగ్‌కు హాజరయ్యారు. తీరికలేని సమయంలో ఇలాంటి మీటింగ్‌లకు వెళ్లడం సంతోషంగా ఉందని లోకేష్ అన్నారు. దేవాన్ష్ గురించి ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేవాన్ష్ నవ్వుతూ ముచ్చట్లు చెప్తుంటే తండ్రిగా గర్వంగా ఉందన్నారు. కొడుకుని చూసి నారా లోకేష్ చాలా సంతోషించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇలాంటి క్షణాలు ఎంతో ప్రత్యేకం అంటూ ఆసక్తికర ట్వీట్ చేశారు. తొలిసారి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణితో కలిసి తన కుమారుడు దేవాన్ష్ చదువుతున్న స్కూల్‌కు వెళ్లారు.. అక్కడ పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం)కు హాజరయ్యారు. ఈ మేరకు సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి తీసుకున్న ఫొటోను 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. 'ప్రజా జీవితంలో తీరిక లేకుండా ఉన్న సమయంలో.. ఇలాంటి క్షణాలు ప్రత్యేక అనుభూతిని ఇస్తాయి. దేవాన్ష్ నవ్వు, చెప్పే ముచ్చట్లు తండ్రిగా సంతోషాన్ని స్తాయి. దేవాన్ష్‌ను చూసి గర్వపడుతున్నాను' అన్నారు మంత్రి లోకేష్. ఆయన సింగపూర్ పర్యటనకు వెళ్లి వచ్చారు.. ఆ వెంటనే దేవాన్ష్ కోసం స్కూల్‌కు వెళ్లారు.. బిజీ షెడ్యూల్ ఉన్నా సరే లోకేష్ పీటీఎంకు హాజరయ్యారు.

గత నెల 10న రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించగా.. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. అక్కడ స్కూల్‌లో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించి విద్యార్థులు, తల్లిదండ్రులకు చంద్రబాబు సూచనలు కూడా చేశారు. ఆ తర్వాత డిజిటల్ క్లాస్‌రూమ్‌లో విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు.. సీఎం టీచర్‌గా మారి పాఠాలు కూడా చెప్పారు. మంత్రి లోకేష్ విద్యార్థులతో కలిసి బెంచ్ మీద కూర్చున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం కూడా చేశారు. పీటీఎంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు. తన చదువుకునే రోజుల్లో పేరెంట్ టీచర్ మీటింగ్స్ జరిగేవని.. కానీ తన తండ్రి చంద్రబాబు ఎప్పుడూ రాలేదని.. తల్లి భువనేశ్వరి మాత్రమే వచ్చేవారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు తన కుమారు డు దేవాన్ష్ విషయంలో కూడా అదే జరుగుతోందని.. తాను పేరెంట్ టీచర్ మీటింగ్‌కు వెళ్లలేకపోతున్నానని.. తన భార్య బ్రాహ్మణి వెళ్తుందన్నారు. ఇప్పుడు చంద్రబాబు విద్యార్థుల పేరెంట్ టీచర్ మీట్‌కు హాజరయ్యార న్నారు. అయితే గత నెల 10వ తేదీన ఈ విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు.. దాదాపు మూడు వారాల తర్వాత లోకేష్ తన కుమారుడు దేవాన్ష్ పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజర య్యారు. ఈ క్రమంలో నారా లోకేష్ చేసిన వ్యాఖ్యల్ని గుర్తు చేస్తున్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ..

ఏపీ: ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభమైంది. అయితే రైతులు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆధార్ నంబర్ ద్వారా అకౌంట్‌లలో డబ్బులు పడ్డాయో లేదో స్టేటస్ తెలుసుకోవచ్చు. ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందు తుంది. రైతులు స్టేటస్ ఎలా చెక్ చేసుకోవాలి అంటే.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా.. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు "అన్నదాత సుఖీభవ" పథకం కింద ఏడాదికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందుతుంది. మొదటి విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు అందిస్తున్నాయి. లబ్ధిదారుల జాబితాలో పేరు లేని రైతులు 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. చాలామందికి ఆధార్, వెబ్‌ల్యాండ్ సహా పలు సమస్యలతో ఇబ్బందిపడు తున్నారు. వెంటనే ఆ



సమస్యల్ని పరిష్కరించాలని అధికారుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశిం చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అందిస్తామన్నారు. అధికారులు కూడా రైతుల సమస్యల్ని పరిష్కరించే పనిలో ఉన్నారు.. డబ్బులు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మరో అవకాశం ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభ పథకానికి సంబంధించిన డబ్బులు వచ్చాయో రాలేదో తెలుసుకోవడానికి స్టేటస్ చెక్ చేసుకునే ఆప్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని కోసం రైతులు ప్రభుత్వ వెబ్‌సైట్ https://annadathasukhibhava.ap.gov.inలోకి వెళ్లి.. చెక్ స్టేటస్ ఆప్షన్ క్లిక్ చేయాలి. రైతు తన ఆధార్ నంబర్ నమోదు చేసి.. పక్కనే ఉండా కాప్చాను ఎంటర్ చేసి సెర్చ్ ఆప్షన్ క్లిక్ చేస్తే అర్హుల వివరాలు కనిపిస్తాయి. అంతేకాదు ఆ రైతు ఈకేవైసీ చేసుకోవాల్సిన అవసరం ఉందో, లేదో కూడా తెలుస్తుంది అంటున్నారు. ఒకవేళ అనర్హులుగా తేలితే రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు మరోసారి అవకాశం కల్పిస్తుంది అంటున్నారు. వ్యవసాయ శాఖ వెబ్‌ల్యాండ్ ద్వారా అర్హుల జాబితాను తయారు చేసింది. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా కుటుంబం యూనిట్‌గా అర్హులను గుర్తించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వారా ఏటా రూ.20 వేల చొప్పున సాయం అందిస్తోంది. ఈ రూ.20వేలల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14 వేలు, కేంద్రం రూ.6 వేలు ఇస్తుంది. ఈ రూ.20వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు కలిపి రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. అర్హత ఉంటే చాలు ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తారు

## ప్రభుత్వ టీచర్లకు అద్భుత అవకాశం..

**రూ.20వేలు, ప్రశంసా పత్రం, పతకం ఇస్తారు.. దరఖాస్తు చేస్కోండి**

ఏపీ: ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా టీచర్లకు అద్భుతమైన అవకాశం కల్పించింది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు సంబంధించి దరఖా స్తుల్ని ఆహ్వానిస్తోంది. ఈ మేరకు శుక్రవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 8 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. టీచర్ల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ నెలాఖరుకు జాబితాను సిద్ధం చేసి వచ్చే నెలలో అవార్డుల్ని అందజేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు దరఖాస్తులు శుక్రవారం నుంచి ఈ నెల 8 వరకు స్వీకరిస్తారు. డివిజన్ స్థాయిలో పరిశీలన చేసి, ఒక్కో కేటగిరీకి ముగ్గురిని ఎంపిక చేస్తారు. టీచర్ల తుది జాబితాను రాష్ట్ర స్థాయి కమిటీ ఖరారు చేస్తుంది. ఎంపికైన వారికి రూ.20 వేల నగదు, ప్రశంస పత్రం, పతకం అందిస్తారు. ఒక్కో కేటగిరీకి ముగ్గురు చొప్పున డివిజన్ స్థాయిలో ఈ నెల 11న పరిశీలించి ఎంపిక చేస్తారు. అనంతరం ఆ జాబితాను జిల్లా విద్యాధికారికి ఈ నెల 12న అందిస్తారు. ఈ నెల 14న జిల్లా స్థాయి కమిటీలో ఒక్కో కేటగిరీకి ఒకరు చొప్పున తుది జాబితాను రూపొంది స్తారు. ఆ తర్వాత ఈ నెల 16న ఈ జాబితాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయానికి పంపిస్తారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ఈ నెల 21 నుంచి 23 వరకు ఇంటర్వ్యూలు నిర్వహి స్తారు. ఈ నెల 35న తుది జాబితాను ఖరారు చేస్తారు. ఈ మేరకు ఎంపికైన ఉపాధ్యాయులకు సెప్టెంబరు 5న రూ.20వేల నగదుతో పాటుగా ప్రశంసా పత్రం, పతకం అందజేస్తారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ జిల్లా స్థాయిలో 30 మంది, మండల స్థాయిలో 10 మందికి మించకుండా అవార్డులకు ఎంపిక చేయాలని ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ పని తీరు కనబరిచిన టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందజేస్తారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 16 మంది చొప్పున ఎంపిక చేసి.. ఆ జాబితాను జిల్లాకు పంపిస్తారు. అక్కడ పరిశీలన తర్వాత మళ్లీ రాష్ట్ర స్థాయికి పంపిస్తారు. చివరిగా ఇంటర్వ్యూలు నిర్వహించిన తర్వాత 104 మందిని ఎంపిక చేస్తారు. ఈ అవార్డుకు దరఖాస్తు చేయకపోయినా ఉత్తమ టీచర్ తరఫున ఎవరైనా ఐదుగురు టీచర్లు సిఫార్సు చేసేందుకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం కోరింది.



ఎంపికైన వారికి రూ.20 వేల నగదు, ప్రశంస పత్రం, పతకం అందిస్తారు. ఒక్కో కేటగిరీకి ముగ్గురు చొప్పున డివిజన్ స్థాయిలో ఈ నెల 11న పరిశీలించి ఎంపిక చేస్తారు. అనంతరం ఆ జాబితాను జిల్లా విద్యాధికారికి ఈ నెల 12న అందిస్తారు. ఈ నెల 14న జిల్లా స్థాయి కమిటీలో ఒక్కో కేటగి రీకి ఒకరు చొప్పున తుది జాబితాను రూపొంది స్తారు. ఆ తర్వాత ఈ నెల 16న ఈ జాబితాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయానికి పంపిస్తారు.

## కార్డు లేకపోయినా ఆరోగ్యశ్రీ కింద వైద్యం..

ఏపీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ (ఆరోగ్యశ్రీ)కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆసుపత్రుల ద్వారా 3,257 రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. పేదలు, మధ్య తరగతివారు, ఇలా కార్డులున్న ప్రతి ఒక్కరు సేవలు పొందుతున్నారు. అయితే ఒకవేళ కార్డు లేకపోతే.. వాళ్లకు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతితో వైద్యం అందుతుంది. ఒకవేళ ఆరోగ్యశ్రీ కార్డు లేని వాళ్లు ఎవరైనా జబ్బు పడితే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి వెళ్లాలి. అక్కడ ఆరోగ్యమిత్ర అనే వ్యక్తిని కలవాలి.. వారు జిల్లా సమన్వయకర్త కార్యాలయానికి సమాచారం ఇస్తారు. అర్హతలను చూసి, నుంచి అనుమతి తీసుకుంటారు. ఆ తర్వాత వైద్య సేవలు అందుతాయి.. ప్రతిరోజు జిల్లాలో 20 నుంచి 30 మందికి ఇలా అనుమతులు ఇస్తున్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు ఉన్న కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుంది. వినికిడి, మాటలు రాని సమస్యలతో పుట్టిన పిల్లలకు రూ. 12 లక్షల వరకు ఖర్చు చేయొచ్చు. క్యాన్సర్ రోగులకు ఎంత ఖర్చయినా ఉచితంగా వైద్యం అందిస్తారు. %జుూ% లో రూ. 1000 దాటితే 836 రకాల జబ్బులకు, ఆరోగ్యశ్రీలో 3,257 రోగాలకు ఉచితంగా వైద్యం లభిస్తుంది. సంవత్సరానికి రూ. 5 లక్షలు లేదా అంతకంటే తక్కువ ఆదాయం ఉన్నవారు ఈ పథకాలకు అర్హులు.

ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరమైన పథకం. దీని ద్వారా పేద ప్రజలకు మంచి వైద్యం అందుతుంది. పుట్టుకతో వచ్చే చెవుడు, మూగ సమస్యలకు కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది. క్యాన్సర్ వ్యాధికి కూడా ఉచితంగా అది కూడా అపరిమితంగా వైద్యం అందిస్తున్నారు. ఈ కార్డు ఉంటే చాలా వరకు వైద్య ఖర్చుల గురించి భయపడాల్సిన అవసరం లేదు. 'రూ.వెయ్యి దాటితే ఈహెచ్ఎస్‌లో 836, ఆరోగ్యశ్రీలో 3,257 రోగాలకు ఉచిత వైద్యం వర్తిస్తుంది.12 ఎకరాల లోపు మాగాణి భూమి, 35 ఎకరాల లోపు మెట్ట భూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. మాగాణి, మెట్ట కలిపి 35 ఎకరాల లోపు ఉన్నా కూడా అర్హులే. శాశ్వత ఉద్యోగులు, పెన్షనర్లు కాకుండా రూ.5 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ఇతర ఉద్యోగులు కూడా ఈ పథకంలో చేరవచ్చు. కుటుంబానికి ఒక కారు ఉన్నా సమస్య లేదు. మున్సిపాలిటీలు, కార్పొరేన్ల పరిధిలో 3వేల చదరపు అడుగుల కంటే తక్కువ ఆస్తి పన్ను చెల్లించే వారు కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చు' అని అధికారులు తెలిపారు.

ట్రస్ట్ పరిధిలోని ఆసుపత్రుల్లో ఆరోగ్యమిత్రల వ్యవస్థ రోగులకు ఉచిత సేవలు అందిస్తుంది. ఆరోగ్యమిత్రలు ఉచితంగా సేవలు అందిస్తారు. డిశ్చార్జ్ అయ్యాక రవాణా ఛార్జీలు కూడా ఇస్తారు. రోగుల



నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడానికి ఐవీఆర్ఎస్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయొచ్చు. డబ్బులు ఎక్కువగా తీసుకుంటే ఫిర్యాదు చేయడానికి 104, 14400 టోల్ ఫ్రీ నంబర్లు ఉన్నాయి. అలాగే ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు ఉన్నవాళ్లకి దేశంలో ఎక్కడైనా.. ఒప్పందం ఉన్న ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవచ్చు.



## ఉచిత బస్సు ప్రయాణం.. గుర్తించుకోవాల్సిన రూల్స్...

ఏపీ: ఏపీ ప్రభుత్వం మహిళలకు ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవ కానుక అందించనుంది. ఆగస్ట్ 15 నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా ఇప్పటికే ప్రకటించింది. అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పేరుకు సంబంధించి సోషల్ మీడియాలో వార్తలు, పోస్టులు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి 'స్త్రీశక్తి' అనే పేరు పెట్టినట్లు నెట్టింట ఓ టికెట్ చక్కర్లు కొడుతోంది. అయితే అది డమ్మీ టికెట్ అని, ఉచిత బస్సు పథకం పేరు ఇంకా ఖరారు కాలేదని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు నోటి నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించి పేరు బయటకు వచ్చింది.

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రకాశం జిల్లాలో పర్యటించారు. దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పేరును బయటపెట్టేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు ప్రకటించారు. స్త్రీశక్తి పథకం కింద మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చన్న సీఎం.. ఈ పథకం అమలుతో రాష్ట్రంలోని రూ.2.62 కోట్ల మంది మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందన్నారు.

మహిళా సాధికారతను ప్రోత్సహించడంతో పాటుగా మహిళలకు ఆర్థికంగా సహాయపడాలనే ఉద్దేశంతో ఈ ఉచిత బస్సు పథకం అమలు చేయనున్నారు. ఈ పథకం అమలుతో ఆగస్ట్ 15 నుంచి రాష్ట్రంలోని 74 శాతం బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీలో 11,449 బస్సులు ఉన్నాయి. వీటిలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయనున్నారు. మొత్తం బస్సులలో వీటి వాటా 8,548 (74 శాతం) అని అధికారులు చెప్తున్నారు వీటితో పాటుగా విద్యార్థుల కోసం నడుపుతున్న బస్సులు, డిపోలలో స్పేర్ కింద ఉన్న బస్సులను కూడా ఉచిత బస్సు పథకం కోసం నడపనున్నారు. గుర్తింపు కార్డులు తప్పనిసరి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరి అని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. దీని ప్రకారం ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు వంటి వాటితో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చు. ఈ పథకం కింద రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే వీలుంది. ఇందులో భాగంగా మహిళలకు జీరో ఫేర్ టికెట్లు జారీ చేస్తారు. ఈ జీరో ఫేర్ టికెట్లలో ప్రయాణానికి సంబంధించిన వివరాలు, పథకం అమలుతో ఎంత డబ్బులు ఆదా అయ్యాయనే వివరాలు ఉంటాయి. వయసుతో సంబంధం లేకుండా మహిళలు అందరికీ ఉచిత బస్సు పథకం వర్తిస్తుంది.

## ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగక్కర్లేదు..

ఏపీ: ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తోంది. ఇకపై ఆన్‌లైన్‌లోనే డిమాండ్ నోటీసులు జారీ చేస్తారు. నగదు రహితంగా పన్నులు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తారు. అలాగే ఆన్‌లైన్, వాట్సాప్ ద్వారా పన్నులు కట్టే వెసులుబాటు కల్పిస్తున్నారు. పన్నుల విధానంలో పారదర్శకత పెంచడానికి స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో రికార్డులను అప్‌లోడ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ఆస్తి పన్ను చెల్లింపు ప్రక్రియలో మార్పులు చేస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆన్‌లైన్‌లోనే ఆస్తి పన్ను డిమాండ్ నోటీసులు జారీ చేస్తారు. నగదు రహితంగా పన్ను వసూళ్లు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఆన్‌లైన్, వాట్సాప్ ద్వారా పన్నులు కట్టే వెసులుబాటు కల్పిస్తున్నారు. పన్నుల విధానంలో పారదర్శకత పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో పంచాయతీ రికార్డుల్లో ఉన్న ఇళ్లు, భవనాలు, షాపుల వివరాలను అప్‌లోడ్ చేశారు. ఈ వివరాలను మళ్ళీ సరి చూసే ప్రక్రియ కూడా పూర్తయింది. త్వరలోనే ప్రజలకు కొత్త విధానం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని పంచాయతీల్లో ఆస్తి పన్ను వసూళ్లను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఆస్తి పన్నుకు సంబంధించి గతేడాది రూ.650 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ.750 కోట్లకు పైగా వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పన్ను వసూళ్లు సరిగా లేవు.. ప్రజల నుంచి ఎంత వసూలు చేశారో, పంచాయతీ బ్యాంకు ఖాతాలో ఎంత జమ చేశారో కూడా కార్యాలయాల్లో సరైన లెక్కల్లేవు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది.

అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పేరుతో పోర్టల్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలోని ఐటీ విభాగం ఇళ్లు, భవనాలు, ఇతర ఆస్తుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసింది. దీని ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించవచ్చు. పంచాయతీల ఆదాయంలో ఆస్తి పన్ను చాలా ముఖ్యమని చెప్పాలి. ఆ దిశగా ప్రభుత్వం పన్నుల విషయంలో అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే భవనాల నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే విధానాన్ని సులభతరం చేసింది. తాజాగా పన్ను చెల్లింపుల్ని కూడా మరింత సులభతరం చేసే దిశగా అడుగులు వేస్తోంది. త్వరలోనే ఈ పన్నుల చెల్లింపు కొత్త విధానానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయి.

# బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారా?



బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు వస్తుండటం దీనికి కారణంగా చెప్పొచ్చు. ఆర్‌బీఐ కిందటేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోతున్న వేళ బ్యాంకులు.. లపై మంచి వడ్డీ అందిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఏ బ్యాంకులో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ప్రజలకు ఇన్వెస్ట్‌మెంట్లపై మనసు మళ్లింది. ముఖ్యంగా కరోనా తర్వాతి కాలంలో ప్రజల్లో ధోరణి మారింది. ఇక పొదుపులో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు వంటివి ఉన్నప్పటికీ.. వీటిల్లో రిస్క్ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే బ్యాంకుల్లో చేసే వారి సంఖ్య పెరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గత సంవత్సరం నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.50 శాతానికి చేర్చింది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. కేవలం సీనియర్ సిటజెన్లకు మాత్రమే కాదు.. ఎవరికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో మంచి రాబడి రావాలనుకుంటే వీటిని ఎంచుకోవచ్చు.

అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వడ్డీ రేట్లను పోల్చుకోవాలి. ఏ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తుందో చూడాలి. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇంకా టెన్యూర్లను బట్టి మారుతుంటాయి. అయితే రూ. కోటి లోపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా ఉన్నాయో మనం ఇప్పుడు చూద్దాం. 6 నెలల నుంచి ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5.25 శాతం నుంచి 5.75 శాతం వడ్డీ వస్తుంది. అదే ఏడాది నుంచి రెండేళ్ల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై 6.80- 7.10 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తోంది. ఇక ఐదేళ్లు పైబడిన డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఇస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకులో చూస్తే వడ్డీ రేట్లు 6 నెలల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై మాత్రం 4.75 శాతం నుంచి 6 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.70 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల డిపాజిట్లపై 7-7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఐదేళ్ల కంటే ఎక్కువ టెన్యూర్ డిపాజట్లపై ఐసీఐసీఐ బ్యాంక్.. 6.9 శాతం నుంచి 7 శాతం వరకు ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6 నెలల నుంచి ఏడాది టెన్యూర్ ఉన్న లపై 4.50 శాతం నుంచి 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సంవత్సరం నుంచి 2 ఏళ్ల కాల పరిమితి ఉన్న డిపాజిట్స్‌పై మాత్రం 6.60 శాతం నుంచి 7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక 2 సంవత్సరాల నుంచి మూడేళ్ల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7-7.15 శాతం ఇస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లు చేసే వారికి 6 నుంచి 6.25 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లపై 6.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక రెండేళ్ల నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.80-7 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్లు పైబడిన టెన్యూర్డ్ డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

# దిగ్గజ బ్యాంక్ గుడ్‌న్యూస్..



దేశంలో 85 ఏళ్ల చరిత్ర కలిగిన దిగ్గజ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. అందులో ఆ స్పెషల్ స్కీమ్ వడ్డీ రేటు పెంచింది. కొత్త రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. 5 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రైవేట్ రంగ బ్యాంకు జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. అందులో 555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ వడ్డీ రేట్లను 40 బెసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు తెలిపింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు నవంబర్ 11, 2023 నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు 1938 వ సంవత్సరంలో ప్రారంభమైంది.

555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్..

జమ్మూకశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్ల కోసం 555 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అందిస్తోంది. తాజాగా ఈ స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డొమెస్టిక్, ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ కస్టమర్లకు 7.10 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.50 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది. జమ్మూకశ్మీర్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు.. 7 రోజుల నుంచి 45 రోజుల వరకు టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై 4. 60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.91 రోజుల నుంచి 180 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4. 75 శాతం వడ్డీ అందిస్తుంది.181 రోజుల నుంచి 270 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.222 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్ డిపాజిట్లపై బ్యాంకు 6. 30 శాతం వడ్డీ రేటు ఇస్తోంది.271 రోజుల నుంచి 332 రోజుల డిపాజిట్లపై బ్యాంకు 6. 00 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది.333 రోజుల టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.334 రోజుల నుంచి ఒక ఏడాది లోపు డిపాజిట్లపై 6. 00 శాతం వడ్డీ అందిస్తుంది.ఒక ఏడాది నుంచి 554 రోజుల వరకు డిపాజిట్లపై బ్యాంకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. 555 రోజుల కాల పరిమితి కలిగిన డిపాజిట్లపై 7. 50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 556 రోజుల నుంచి రెండు ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 10 శాతం వడ్డీ కల్పిస్తోంది. 2 ఏళ్ల నుంచి 3

# సహారా గ్రూప్ చీఫ్ మృతి..



సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణానంతరం ప్రధానంగా సెబీ వద్ద ఉన్న రూ.25 వేల కోట్ల నగదు ఫోకస్‌లోకి వచ్చింది. సహారా గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ సుబ్రతా రాయ్ కన్నుమూశారు. 75 ఏళ్ల ఆయన గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచినట్లు సహారా గ్రూప్ ప్రకటన చేసింది. అయితే, ఇప్పుడు ఓ అంశం తెరపైకి వచ్చింది. అదే సెబీ వద్ద పంపిణీ చేయకుండా ఉన్న రూ.25 వేల కోట్ల నిధులు అంశం వెలుగులోకి వచ్చింది. ఆ డబ్బులు సహారా ఇన్వెస్టర్లకు పంపిణీ చేస్తారా? సుబ్రతా రాయ్ మృతి నేపథ్యంలో ఏం జరగనుంది? అనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. ఆ వివరాలు ఓసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణానంతరం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఖాతాల ఉన్న పంపిణీ చేయని ఫండ్స్ రూ.25 వేల కోట్లు ప్రస్తుతం ఫోకస్ లోకి వచ్చాయి. ఆయన పోజీ స్కీమ్‌లతో నిబంధనలు అతిక్రమించినట్లు నియంత్రణ, చట్టపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2011లో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ.. రెండు సహారా గ్రూప్ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఉన్నాయి. బాండ్ల ద్వారా సుమారు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల ద్వారా సేకరించిన డబ్బులను రిఫండ్ చేయాలని ఆదేశించింది సెబీ. తమ రూల్స్, రెగ్యులేషన్స్‌ను అతిక్రమించినట్లు గుర్తించిన క్రమంలో ఈ ఆదేశాలు జారీ చేసింది సెబీ. దీర్ఘకాలం పాటు ఈ అంశంపై పోరాటం చేశారు సహారా చీఫ్ సుబ్రతా రాయ్. అయితే, సుప్రీం కోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 31, 2012న సెబీ ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సహారాకు చెందిన ఆ రెండు సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను 15 శాతం వడ్డీ రేటుతో తిరిగి చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, 95 శాతానికిపైగా ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేసినట్లు గ్రూప్ వెల్లడించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులకు తదుపరి రిఫండ్ కోసం సెబీ వద్ద దాదాపు రూ.24 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు తెలిపింది. 11 ఏళ్ల తర్వాత సుమారు రూ.138.07 కోట్లు రీఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు.. సెబీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంక్ ఖాతాలో రూ.24 వేల కోట్లు జమ చేయగా.. ఇప్పుడు అవి రూ.25 వేల కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. సెబీ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2023 నాటికి 19,650 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17,526 దరఖాస్తులకు సంబంధించి రూ. 138.07 కోట్లు రిఫండ్ చేసింది. అందులో వడ్డీ రూ.67.98 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మిగిలిన దరఖాస్తుల కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో వాటిని తిరస్కరించినట్లు తెలిపింది. ప్రస్తుతం సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మృతి చెందిన క్రమంలో మరోసారి ఆ రూ.25 వేల కోట్లు ఫోకస్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం సెబీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందని వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయ్..

పీఎం కిసాన్ నిధుల్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. నవంబర్ 15న ఝార్ఖండ్ పర్యటనలో ఉన్న ప్రధాని.. 15వ విడత డబ్బుల్ని రైతుల అకౌంట్లలో వేశారు. మొత్తం 8 కోట్ల మందికిపైగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకుపైగా నగదు జమ అయింది. ఈ స్కీం కింద 15వ విడతలో భాగంగా ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేలు వచ్చి చేరాయి. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులు ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఈ ఓటీపీ బేస్డ్ ఇకేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ బేస్డ్ ఇ-కేవైసీ కోసం అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సందర్శించాలి. రైతుల సంక్షేమం కోసం.. పంట సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం.. దీనికింద అర్హులైన రైతులకు ఏటా పంటసాయం కింద రూ. 6 వేలు అందిస్తోంది. ప్రతి 4 నెలల కు ఓసారి రూ. 2 వేల చొప్పున ఇస్తోంది. ఈ డబ్బు లు నేరుగా రైతుల అకౌంట్లలో జమవుతాయి. ఇకేవైసీ పూర్తి చేసిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బు లు పడతాయని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. డబ్బులు పడకున్నా.. అసలు బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో కూడా చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పీఎం కిసాన్ పోర్టల్‌లో బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా , బ్లాక్, విలేజ్ ఎంటర్ చేసి గెట్ రిపోర్ట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ పేరు ఉందో లేదో తెలుస్తోంది.

# సెకెనుకి 150 సినిమాలు..

గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ అభివృద్ధిలో చైనా తనదైన ముద్ర వేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని సైతం అధిగమించి ముందుకెళ్తోంది. తాజాగా, ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన మరో సంచలనానికి తెరతీసింది డ్రాగన్. ఏకంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆవిష్కరించి.. ఆశ్చర్యానికి గురిచేసింది. దీని వేగం 1.2 టెరా బైట్స్ కాగా.. ఇప్పటి వరకూ అమెరికాలో ఉన్న 5 జీ వేగం 400 గిగా బైట్లు. సాంకేతిక అభివృద్ధి విషయంలో చైనా మరో సంచలనా నికి తెరతీసింది. ప్రపంచంలోని అత్యంత వేగ వంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను చైనా సంస్థ లు సోమవారం ఆవిష్కరించాయి. సెకనుకు 1.2 టెరాబైట్ డేటాను ప్రసారం చేయగల సామర్థ్యం దీని సొంతమని సౌత్ చైనా మార్నిం గ్ పోస్ట్ కథనం పేర్కొంది. ఈ వేగం ప్రస్తుత ప్రధాన ఇంటర్నెట్ మార్గాల కంటే పది రెట్లు ఎక్కువని తెలిపింది.



ఈ ప్రాజెక్ట్‌ను సింఘువా విశ్వవిద్యాలయం, చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టాయి. మొత్తం 3,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ఈ నెట్‌వర్క్.. బీజింగ్, వుహాన్, గ్వాంగ్జూలను విస్తృతమైన ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానం చేస్తుంది. సెకనుకు 1.2 టెరాబైట్‌ల (1,200 గిగాబైట్‌లు) డేటాను ప్రసారం చేసే సామర్థ్యా న్ని కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు సెకనుకు కేవలం 100 గిగాబైట్ల వేగంతో పనిచేస్తాయి. అమెరికా ఇటీవలే సెకనుకు 400 గిగాబైట్ల వేగంతో 5జీ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించింది. ముఖ్యంగా బీజింగ్-వుహాన్-గ్వాంగ్జూ కనెక్షన్ చైనా భవిష్యత్తు ఇంటర్నెట్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగం. దశాబ్దం పాటు కొనసాగిన కార్యాచరణ, జాతీయ చైనా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నెట్‌వర్క్ (సెర్నెట్) కృషికి ఫలితం ఇది. జులైలో యాక్టివ్ చేసిన ఈ ప్రాజెక్టును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నెట్‌వర్క్ అన్ని ఆపరేషనల్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసి, విశ్వసనీ యంగా పనిచేసినట్టు అధికారులు తెలిపారు. హువాయి టెక్నాలజీస్ వైస్-ప్రెసిడెంట్ వాంగ్ లీ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ నిజంగా ఎంత వేగం గా ఉందో అర్థం చేసుకోవడానికి ఇదో ఉదా హరణ అని అన్నారు. 'ఇది కేవలం ఒక సెకను లో 150 హై-డెఫినిషన్ ఫిల్మ్‌లకు సమానమైన డేటాను బదిలీ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది' అని వివరించారు. 'సూపర్‌ఫాస్ట్ లైన్ విజయవంతమైన ఆపరేషన్ మాత్రమే కాదు, చైనాకు ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్‌ను నిర్మించడానికి అధునాతన సాంకేతికతను కూడా అందిస్తుంది'అని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఎఫ్ఐటీఐ ప్రాజెక్ట్ లీడర్ వు జియాన్‌పింగ్ వ్యాఖ్యానించారు. సింఘువా యూనివర్సిటీకి చెందిన జు మింగ్‌వీ దీనిని సూపర్‌ఫాస్ట్ రైలు ట్రాక్‌తో పోల్చారు. అదే స్థాయిలో డేటాను తీసుకువెళ్లేందుకు 10 సాధారణ ట్రాక్‌ల అవసరాన్ని ఇది భర్తీ చేస్తుందని, ఫలితంగా మరింత ఖర్చుతో కూడుకున్న, నిర్వహించదగిన వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. దీనికి అవసరమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్నీ దేశీయంగా తయారుచేసినట్టు ఆయన వెల్లడించారు.



# నా బ్లడ్‌తో మా నాన్న వయసు తగ్గిపోయింది

భూమిపై పుట్టిన ప్రతి జీవీ గిట్టక మానదు.. ఎంతటి వాళ్లైనా మరణాన్ని తప్పించుకోలేరు. కానీ, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిత, వైద్యం ద్వారా వయసురీత్యా శరీరంలో వచ్చే మార్పులను మాత్రం తప్పించుకోవచ్చని చెబుతున్నారు. వయసు పెరుగుతున్నా కొద్దీ తమ శరీరంలో చోటుచేసుకునే మార్పులపై చాలా మంది నిరాశకు గురవుతారు. ఈ నిరుత్సాహాన్ని తగ్గించేందుకు సరికొత్త టెక్నాలజీ పుట్టుకొచ్చింది దీని ద్వారా ఆరోగ్యకరంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

అమెరికాకు చెందిన వ్యాపారవేత్త బ్రెయిన్ జాన్సన్ జన్యుపరమైన చికిత్సతో తన వయసు తగ్గించుకోడానికి ఏడాదికి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చికిత్స వల్ల తన వయసు మాత్రమే కాకుండా అతడి తండ్రి వయసు కూడా తగ్గిపోయిందని చెప్పాడు. తన రక్తాన్ని ఎక్కించుకున్న తన తండ్రి వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని ట్వీట్ చేశాడు. తన ఒంటి నుంచి తీసిన లీటరు ప్లాస్మాను 71 ఏళ్ల వయసున్న తన తండ్రికి ఎక్కించడంతో ఆయన వయసు 46కు తగ్గిపోయిందని ట్విట్టర్‌లో వెల్లడించాడు. అయితే, ఈ ప్రక్రియలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ఫలితాల విషయంలో కొన్ని పరిమితులను గుర్తించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని లీటరు ప్లాస్మాను స్వీకరించిన తర్వాత మా నాన్న (71 ఏళ్లు) వృద్ధాప్య వేగం 25 సంవత్సరాలకు సమానంగా తగ్గింది.. చికిత్స తీసుకున్నన ఆరు నెలల తర్వాత కూడా అదే స్థాయిలో ఉంది. అంటే ఏమిటి? మనం ఎంత పెద్దవారైతే అంత వేగంగా వృద్ధాప్యం వస్తుంది. నా ప్లాస్మాలో 1 లీటరు తీసుకున్న తర్వాత మా నాన్న 46 ఏళ్ల వయస్సుకు తగ్గిపోయారు.. గతంలో అతను 71 ఏళ్ల వయస్సు వృద్ధాప్యంలో ఉన్నాడు. నేను అతడి రక్తం పంచుకుపుట్టిన వ్యక్తిని' అని ట్వీట్ చేశారు. ఆయన వృద్ధాప్య రేటు తగ్గడానికి కారణం తన నుంచి తీసుకున్న లీటరు కంటే అతడి స్వంత ప్లాస్మాలోని 600 మిల్లీలీటర్లను తొలగించడం వల్ల కావచ్చునని కూడా అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వయసు తగ్గించేందుకు తాను తీసుకుంటున్న చికిత్సల గురించి బ్రెయిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. చికిత్సలో భాగంగా రోజుకు 111 ఔషధాలను తీసుకుంటూ.. పురోగతిని ట్రాక్ చేయడానికి వివిధ ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలను కూడా ఉపయోగిస్తున్నారు. తలపై ఎరుపు కాంతికి, మలం నమూనాలను సేకరించడానికి బేస్ బాల్ టోపీని ధరిస్తారు. అంతేకాదు, రాత్రివేళ అంగస్తంభనలను గమనించేందుకు పురుషాంగానికి చిన్న జెట్ ప్యాక్‌ను అమర్చి నిద్రపోతారు. తన మొత్తం శరీరాన్ని యాంటీ ఏజింగ్ అల్గారిథమ్‌కి మార్చడమే లక్ష్యమని జాన్సన్ చెప్పారు. ప్రస్తుతం ఆయన వయసు 46 ఏళ్లు కాగా.. అవయవాలు 18 ఏళ్ల యువకుడిలా పనిచేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయం 5 గంటల కల్లా నిద్రలేచే జాన్సన్.. 11 గంటలకే లంచ్ పూర్తిచేస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య 2,250 క్యాలరీల ఆహారం తీసుకుంటారు. రాత్రి 8.30 గంటలకే నిద్రపోతారు. ఈ చికిత్స కోసం ఏకంగా 30 మంది వైద్యులను నియమించుకోవడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఆయుధాలు అమ్ముకుంటోందా..?

పాకిస్థాన్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు రాజకీయంగా అస్థిరత ఏర్పడగా.. మరోవైపు.. ఆర్థిక సంక్షో భంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశం గురించి సంచలన విషయం ఒకటి బయట పడింది. ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయిన పాక్.. తమ వద్ద ఆయుధాలను బయటి దేశాలకు విక్రయించి.. డబ్బులు సమకూర్చుకుంటోందని కథనాలు వెలువడటం సంచలనంగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటికి వచ్చేందుకు తమ వద్ద ఉన్న ఆయుధాలను విక్రయిస్తోందని పాక్ మీడియా పేర్కొనడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య దాదాపు 2 ఏళ్లుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో డబ్బులు సంపాదించుకు నేందుకు పాకిస్థాన్ ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమ్ముకుంటోందని పేర్కొంది. ఈ ఆయుధా లను విక్రయించడంలో భాగంగా గత సంవత్సరం పాకిస్థాన్.. అమెరికాకు చెందిన 2 ప్రైవేట్ కంపెనీలతో ఆయుధ ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఆ ఒప్పందం ద్వారా 364 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో రూ. 3 వేల కోట్లకు పైగా పాకిస్థాన్ సంపాదించినట్లు తెలుస్తుంది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధంలో భాగంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్ ఈ రూ.3 వేల కోట్లను సంపాదించిందని పాక్ మీడియా తెలిపింది. అమెరికన్ ఫెడరల్ ప్రొక్యూర్‌మెంట్ డేటా సిస్టమ్ నుంచి వెల్లడైన ఈ ఒప్పందం వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన గ్లోబల్ మిలిటరీ, నార్త్రోప్ గ్రుమ్మన్ అనే రెండు కంపెనీలకు 155 ఎంఎం షెల్స్‌ను విక్ర యించేందుకు పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకు oదని బీబీసీ ఉర్దూ ఒక కథ నాన్ని ప్రసారం చేసింది. అయితే డబ్బును సమకూర్చుకునేందుకు తాము ఆయుధాలను విక్రయించినట్లు వస్తున్న వార్తలు, కథనాలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌కు తాము ఎలాంటి మందుగుండు సామాగ్రిని అందించలేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. ఇక ఇదే విషయాన్ని ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం కూడా వెల్లడిం చింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపణ లను కొట్టిపారేసింది. ఈ మేరకు ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య తటస్థ విధానాన్ని కొనసాగిస్తోందని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు వారికి ఎలాంటి ఆయుధాలు గానీ.. మందుగుండు సామాగ్రిని కానీ అమ్మికోలేదని స్పష్టం చేసింది. అయితే ఈ ఒప్పందాలు జరిగినట్లు చెబుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ డెమోక్రటి క్ మూవ్‌మెంట్ పాలనలో జరిగాయని పేర్కొంది. అయితే గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ ప్రభుత్వాన్ని.. పీఎండీ పార్టీ గద్దె దింపిందని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించిన సమయంలో అప్పుడు ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ రష్యాలో పర్యటించినట్లు పాక్ తెలిపింది. మరోవైపు.. బీబీసీ ఉర్దూ ఇచ్చిన నివేదిక ప్రకారం.. అమెరికా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ మిలిటరీ కంపెనీకి 232 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని తెలిపింది. ఇక నార్త్‌రోప్ గ్రుమ్మన్‌తో 131 మిలియన్ డాలర్లు అంటే రూ.వెయ్యి కోట్ల విలువైన మరో ఒప్పందంపై పాక్ సంతకం చేసిందని తెలుస్తోం ది. ఈ ఒప్పందాల గడువు అక్టోబర్ 2023 అంటే గత నెలతో ముగిసింద ని బీబీసీ ఉర్దూ నివేదికలో వెల్లడైంది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్ నుంచి ఐదుసార్లు రావల్పిండిలో ల్యాండ్ అయిన బ్రిటిష్ మిలటరీ కార్గో విమానంలో ఆ ఆయుధాలను సరఫరా చేశారని ఈ నివేదికలో ఆరోపణలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆయుధాల ఎగుమతులు 3 వేల శాతం పెరిగాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ డేటా కూడా ప్రకటించిందని బీబీసీ ఉర్దూ సాక్ష్యాలను కూడా వెల్లడించింది. పాకిస్తాన్ 2021-22లో 13 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.100 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేయగా.. 2022-23 లో 415 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3500 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది.





# మంచు విష్ణుకి ఏమైంది..

'కన్నప్ప' సినిమా తర్వాత నటనకు బ్రేక్ ఇచ్చిన విష్ణు మంచు తాజాగా తిరుపతిలో మోహన్‌బాబు యూనివర్సిటీ రెండో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివమణి, విజయ్ దర్డాలకు డాక్టరేట్‌లు అందజేశారు. ఈ వేడుకలో విష్ణు లుక్ చూసి అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. చలాకీగా కనిపించే ఆయన ఈసారి చిక్కిపోయినట్లుగా, బలహీనంగా కనబడడంతో ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆయన సినిమా ప్రమోషన్లకు దూరంగా ఉంటూ కుటుంబంతో టైమ్ గడుపుతున్నారు. 'కన్నప్ప' ఓటీటీ రిలీజ్ డేట్ ఇంకా ఖరారవ్వలేదు.


ఇటీవలే ' కన్నప్ప ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు మంచు విష్ణు . తానే హీరోగా స్వీయ నిర్మాణంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించిన విష్ణు దీనికోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యాడు. అయితే ఇది తన డ్రీమ్ ప్రాజెక్టు కావడంతో అన్నింటినీ భరించి ఎట్టకేలకు ప్రాజెక్టును పూర్తిచేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడు. ఈ మూవీలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, శరత్‌కుమార్, కాజల్ అగర్వాల్, మధుబాల వంటి స్టార్లు నటించడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. దానికి తగినట్లుగానే ఫస్ట్ లుక్స్, టీజర్, ట్రైలర్ మరింత హైప్ తీసుకొచ్చాయి. దీంతో చానాళ్ల తర్వాత విష్ణు బ్లాక్‌బస్టర్ అందుకోబోతున్నాడని ఆయన ఫ్యాన్స్ ఆశించారు. ప్రమోషన్లలో అంతా తానొక్కడై వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ బాగా కష్టపడ్డాడు.

విష్ణు ఆశించినట్లు 'కన్నప్ప'కి తొలిరోజు మంచి టాకే వచ్చింది. కలెక్షన్లు కూడా ఆశించిన స్థాయిలోనే ఉన్నాయి. అయితే మూడు రోజులు గడిచేసరికి కలెక్షన్లు బాగా వీక్ అయిపోయాయి. దీంతో వారం తిరిగేసరికి చాలా థియేటర్లలో తీసేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ చిత్రంతో తమకు నష్టం రాలేదని మంచు ఫ్యామిలీ చెబుతున్నా.. మార్కెట్‌లో మాత్రం మరో టాక్ ఉంది. బడ్జెట్‌లో కనీసం సగం కూడా రాబట్టలేకపోయినట్లు ఇండస్ట్రీలో చాలామంది చెబుతున్నారు. అయితే అసలు కథని పక్కనపెట్టి అవసరం లేని పాత్రలు క్రియేట్ చేయడం, తెగల మధ్య పోరాటాలు చూపించడం, ఫస్టాఫ్‌లో కాస్త రక్తి ఎక్కువ కావడంతో సినిమా తేడా కొట్టేసిందని చాలామంది అభిప్రాయపడ్డారు.

'కన్నప్ప' రిలీజ్ వరకు మీడియాలో సందడి చేసిన మంచు విష్ణు మళ్లీ ఎక్కడా కనిపించలేదు. ఆయన మరో చిత్రాన్ని లైన్లో పెట్టబోతున్నారని వార్తలొచ్చినా దానిపై క్లారిటీ రాలేదు.

'కన్నప్ప' తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన విష్ణు ఆ టైమ్‌ని ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తున్నారు. అంతేకాకుండా విద్యానికేతన్, మోహన్‌బాబు యూనివర్సిటీల వ్యవహారాల్లో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మోహన్‌బాబు యూనివర్సిటీ స్నాతకోత్సవంలో సందడి చేశారు. ఈ సందర్భంగా డ్రమ్స్ కళాకారుడు శివమణి, మీడియా ఫీల్డ్‌కు చెందిన విజయ్ దర్డాలకు ప్రకటించిన డాక్టరేట్‌ను పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు విష్ణు లుక్‌పై భిన్నంగా స్పందిస్తున్నారు. సినిమాలో, మూవీ ప్రమోషన్లలో ఎంతో చలాకీగా, యాక్టివ్‌గా కనిపించిన ఆయన ఈ ఫోటోల్లో చాలా నీరసంగా కాస్త బక్కగా కనిపిస్తున్నారు. దీంతో ఆయన అనారోగ్యంగా బాధపడుతున్నారా? అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కన్నప్ప హెయిర్ స్టైల్‌నే కంటిన్యూ చేస్తున్న విష్ణు మొహంలో మాత్రం ఆ కళ కనిపించడం లేదని అంటున్నారు. దీంతో ఆయనకి ఏమైందోనని ఆరా తీస్తున్నారు.





# కాంతార 3లో తారక్?

కన్నడ స్టార్ హీరో, జాతీయ ఉత్తమ నటుడు రిషబ్‌శెట్టి కెరీర్‌నే మార్చేసిన సినిమా ' కాంతార ' అప్పటివరకు కన్నడ ప్రేక్షకులకి తప్ప ఇతర భాషల ప్రేక్షకులకి పరిచయం లేని రిషబ్.. ఈ మూవీతో ఒక్క రాత్రిలో స్టార్ అయిపోయాడు. ఆయన నటనకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. కన్నడ స్టార్ కాస్తా పాన్ ఇండియా స్టార్‌గా మారిపోయాడు. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ మూవీ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఈ నేపథ్యం లోనే 'కాంతార'కు ప్రీక్వెల్ తీస్తున్నారు మేకర్స్. 'కాంతార' చిత్రానికి ముందుకు ఏం జరిగింది అన్నది స్టోరీ లైన్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఫస్ట్ పార్ట్ మాదిరిగానే ఇందులోనూ రిషబ్ శెట్టి నటించడంతో పాటు దర్శకత్వం కూడా వహించారు. ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకోగా అక్టోబర్ 2న రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే 'కాంతార 2' ఇంకా విడుదల కాకుండా మూడో పార్ట్ కూడా తీసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇది 'కాంతార'కు సీక్వెల్‌గా ఉండబోతోందట. 'కాంతార 2' రిలీజ్ అయ్యాక ఈ చిత్రం పట్టాలెక్కనుందని టాక్ వినిపిస్తోంది. అయితే అది నిజం కాదని తెలుస్తోంది. ఎందుకంటే రిషబ్ శెట్టి చేతిలో ఇప్పటికే మూడు నాలుగు చిత్రాలు ఉన్నాయి. ఛత్రపతి శివాజీ బయోపిక్, 'జై హనుమాన్' చిత్రాలతో పాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లో ఓ పీరియాడికల్ యాక్షన్ డ్రామా చేతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాకే 'కాంతార 3'ని సెట్స్ మీదికి తీసుకెళ్లనున్నాడట రిషబ్. 'కాంతార' ఫ్రాంచైజీలో మూడు చిత్రాలకు కలిపి రూ.200 కోట్ల వరకు రెమ్యునరే షన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం... 'కాంతార 3'లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించనున్నారట. ఇందుకు సంబంధించి ఆయనతో చర్చ లు కూడా ముగిశాయని టాక్. ఇదే నిజమైతే మాత్రం ఈ మూవీ మరోస్థాయికి చేరడం ఖాయం. రిషబ్ శెట్టి, ఎన్టీఆర్ మంచి స్నేహితులు అన్న సంగతి తెలిసిందే. తన తల్లి శాలిని స్వరాష్ట్రం కర్ణాటక కావడంతో ఆయన కన్నడ బాష కూడా అనర్గళంగా మాట్లాడతారు. దీంతో ఎన్టీఆర్ 'కాంతార 3'లో నటించబోతున్నారన్న వార్త ఆసక్తికరంగా మారింది. ఎన్టీఆర్ తాజాగా నటించిన 'వార్ 2' సినిమా ఈ నెల 14న రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ మూవీతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఎన్టీఆర్... 'కాంతార 3'తో కన్నడ ఇండస్ట్రీలోనూ అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉన్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ చేతిలో అనేక భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఆయన ఓ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. 'దేవర 2' కూడా త్వరలోనే పట్టాలెక్కేందుకు సిద్ధమైంది.



# వెండితెరపై నరసింహుడి ఉగ్ర తాండవం

సుమారు ?15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన యానిమేటెడ్ చిత్రం 'మహావతార్ నరసింహ' తొలి రోజు కేవలం ?1.75 కోట్లు మాత్రమే రాబట్టింది. అయితే మౌత్ టాక్‌తో పెరుగుతున్న క్రేజ్ నేపథ్యంలో ప్రేక్షకులు భారీగా థియేటర్లు పెంచారు. కేవలం 8 రోజుల్లోనే ?60.5 కోట్లు వసూలు చేసి దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ సినిమాగా రికార్డు సృష్టించింది. శని, ఆదివారాల్లో బంపర్ కలెక్షన్లతో 10 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ?105 కోట్లు రాబట్టి చరిత్రను నమోదు చేసింది. ఇది భారతీయ యానిమేషన్ సినిమాల చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచింది.

ఒక సినిమా హిట్టు కావాలంటే ఎంత ఎక్కువ బడ్జెట్‌తో తీశామన్నది కాదు.. ప్రేక్షకులకి ఎంత కనెక్ట్ అయ్యేలా తీశామన్నదే ముఖ్యం. స్టార్ హీరోలు లేవు, హీరోయిన్‌తో రొమాన్స్ సీన్లు లేవు, ఐటెం సాంగ్స్ లేవు, బూతుల్లేవ్, విసిగించే కామెడీ లేదు... అసలు ఈ సినిమాలో మనుషులే నటించలేదు. కానీ ఇండియన్ బాక్సాఫీస్‌ని షేక్ చేసి పారేస్తోంది. అదే ' మహావతార్ నరసింహ ' యానిమేషన్ సినిమా. ఎలాంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా చిన్న సినిమాగా తక్కువ థియేటర్లలో రిలీజైన ఈ మూవీ దేశవ్యాప్తంగా ప్రభంజనం సృష్టిస్తోంది. కేజీఎఫ్, కేజీఎఫ్ 2, కాంతార, సలార్.. లాంటి భారీ చిత్రాలను అందించిన హొంబలే ఫిల్మ్స్ బ్యానర్, క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ చిత్రాన్ని నిర్మించింది. జులై 25న విడుదలైన ఈ మూవీకి ప్రేక్షకులు బ్రహ్మరథం చేపడుతున్నారు. ప్రహ్లాదుడి చరిత్ర.. మహా విష్ణువుకు, రాక్షస రాజు హిరణ్యకశిపునికి మధ్య యుద్ధం వంటి అంశాలతో 'మహావతార్ నరసింహ' చిత్రాన్ని రూపొందించారు. దీనికి అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు.

సుమారు రూ.15 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'మహావతార్ నరసింహ' తొలిరోజు కేవలం రూ.1.75 కోట్లు మాత్రమే రాబట్టింది. అయితే మౌత్ టాక్ బాగుండటంతో ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కట్టారు. రోజురోజుకీ కలెక్షన్లు పెరుగుతుండటంతో కేవలం 8 రోజుల్లోనే ?60.5 కోట్లు వసూలు చేసి భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ చిత్రంగా ఆల్ టైమ్ రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే శని, ఆదివారాల్లో చిత్రం భారీ కలెక్షన్లు రాబట్టింది. 10 రోజులు రన్ పూర్తయ్యేసరికి ప్రపంచవ్యాప్తంగా రూ.105 కోట్లు కలెక్ట్ చేసి చరిత్ర సృష్టించింది.

'మహావతార్ నరసింహ' దెబ్బకి పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాకి గట్టి దెబ్బే తగిలింది. 10 రోజుల రన్ పూర్తయినా ఈ మూవీ ప్రభంజనం ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. ఈ మూవీ ఘన విజయం సాధించడంతో ఈ సిరీస్‌లో రాబోయే చిత్రాలపై అప్పుడే అంచనాలు మొదలయ్యాయి. 'మహావతార్ నరసింహ' చిత్ర విజయంతో మరిన్ని యానిమేటెడ్ చిత్రాలు వచ్చే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.



# షూటింగ్ అడ్డగింత

ఫిలిం ఛాంబర్ అంగీకరించకపోవడంతో షూటింగులు నిలిచిపోయాయి. అయితే మైత్రి మూవీ మేకర్స్ మాత్రం పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్‌ను కొనసాగిస్తోంది. సీనియర్ ఆర్టిస్టుల డేట్స్ ఉండటంతో షూటింగ్ ఆపితే నష్టం కలుగుతుందని ముంబయి నుండి కార్మికులను తెప్పించి అన్నపూర్ణ స్టూడియోలో షూటింగ్ చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నేతలు అక్కడకు వెళ్లి షూటింగ్ ఆపే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. తెలుగు సినీ పరిశ్రమలో కార్మిక సంఘాల బంద్ మొదలైంది. తమకు 30 శాతం వేతనాలు పెంచకపోతే సోమవారం నుంచి బంద్ చేస్తామని ఫిల్మ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తమకు వేతనాలు పెంచుతామని ఒప్పుకున్న నిర్మాతల చిత్రాలకు తప్ప మిగతావారి సినిమాల షూటింగులకు పనిచేయబోమని వారు హెచ్చరించారు. అయితే వారి డిమాండ్‌కు ఫిల్మ్ ఛాంబర్ ససేమిరా ఒప్పుకోలేదు. కార్మికులకు ఇప్పటికే ఎక్కువ వేతనాలు ఇస్తున్నామని... మళ్లీ 30 శాతం పెంపు అంటే తమవల్ల కాదని ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులు తేల్చిచెప్పారు. నిర్మాత లెవరూ భయపడి వర్కర్స్ ఫెడరేషన్‌తో ప్రైవేట్ ఒప్పందాలు చేసుకోవద్దని సూచించారు. ఫిల్మ్ ఫెడరేషన్, ఫిల్మ్ ఛాంబర్ మధ్య చర్చలు విఫలం కావడంతో సోమవారం నుంచి తెలుగు సినీ పరిశ్రమలో బంద్ సైరన్ మోగింది. కార్మికులెవరూ షూటింగులకు వెళ్లకుండా తమ నిరసన తెలియ జేస్తున్నారు.

# తిరుమలలో నామకరణం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, రహస్యా గోరక్ తమ బిడ్డ నామకరణ కార్యక్రమాన్ని తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్వహించారు. తమ కుమారుడికి 'హను అబ్బవరం' అనే పేరు పెట్టారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. "శ్రీవారి సన్నిధిలో బాబుకి నామకరణం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. స్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ మన కుటుంబంపై ఉండాలని ఆశిస్తున్నాం" అని కిరణ్ అన్నారు. సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం 'కే ర్యాంప్', 'చెన్నై లవ్ స్టోరీ' షూటింగ్‌లో ఉన్నారని, త్వరలో మరో సినిమా ప్రారంభం కానుందని తెలిపారు.

షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమస్ అయి 'రాజావారు రాణిగారు' చిత్రంలో హీరోగా మారాడు కడప కుర్రాడు కిరణ్ అబ్బవరం . తొలి చిత్రంతోనే హిట్టు కొట్టి ఇండస్ట్రీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం, సెబాస్టియన్ పీ 524, సమ్మతమే, నేను మీకు బాగా కావాల్సిన వాడిని, వినరో భాగ్యము విష్ణుకథ, రూల్స్ రంజన్.. ఇలా



వరుస చిత్రాలతో ఇండస్ట్రీలో నిలదొక్కుకున్నాడు. అయితే ఎస్ఆర్ కల్యాణ మండపం మూవీ తప్ప మిగిలినవన్నీ ఫ్లాప్ కావడంతో కిరణ్ అబ్బవరం పని ఇక అయిపోయిందన్న టాక్ ఇండస్ట్రీలో మొదలైంది. ఆ తర్వాత కసితో 'క' మూవీ తీసి బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. ఆ దెబ్బతో తనను విమర్శించిన వాళ్ల నోళ్లు మూయించాడు.

తన తొలి సినిమాలో హీరోయిన్‌గా నటించిన రహస్య గోరక్‌కి ప్రేమించి పెళ్లాడిన కిరణ్ ఇటీవలే తండ్రిగా ప్రమోషన్ పొందాడు. సోమవారం భార్య, కుమారుడితో కలిసి తిరుమలకు వచ్చిన ఆయన శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తన కొడుక్కి శ్రీవారి సన్నిధిలోనే నామకరణం కూడా చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కుమారుడు పుట్టాక తొలిసారి శ్రీవారి సన్నిధికి వచ్చామని, దర్శనం బాగా జరిగిందన్నారు. తన కొడుక్కి స్వామివారి సన్నిధిలో నామకరణం చేయించామన్నారు. హనుమాన్ జయంతి రోజును పుట్టడంతో 'హను అబ్బవరం'గా నామకరణం చేశామని తెలిపారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం కే ర్యాంప్, చెన్నై లవ్ స్టోరీ చిత్రాల్లో నటిస్తున్నానని, ఈ నెల రెండో వారంలో మరో సినిమా ప్రారంభం కానుందని కిరణ్ అబ్బవరం తెలిపాడు.




# ఈ జీవితం అభిమానులు ఇచ్చిందే...

ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా సినీ ఇండస్ట్రీలో రాణించి స్టార్ హీరోగా ఎదగొచ్చని నిరూపించాడు అజిత్ కుమార్. కెరీర్ తొలినాళ్లలో లవర్ బాయ్ ఇమేజ్ తెచ్చుకున్న ఆయన ఆ తర్వాత మాస్ హీరోగా మారి తమిళ ఇండస్ట్రీనే శాసించే స్థాయికి చేరుకున్నాడు. కోట్లాది మందికి అభిమాన హీరో అయ్యాడు. ఓవైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు తనకెంతో ఇష్టమైన కార్ రేసింగుల్లో పాల్గొంటూ తన అభిరుచిని చాటుకుంటున్నాడు. అజిత్ సినీ ఇండస్ట్రీకి వచ్చి 33 ఏళ్లయింది. ఈ సందర్భంగా తనను అభిమానులను ఉద్దేశించి ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. తన సినీ ప్రయాణంలో అండగా ఉన్న అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పిన అజిత్.. తన జర్నీలో ఎన్నో ఇబ్బందులు పడ్డానని, ఎత్తుపల్లాలని చూశానంటూ ఎమోషనల్ అయ్యారు.

'సినీ ఇండస్ట్రీలో 33 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా అభిమానులతో ఎన్నో విషయాలు పంచుకోవాలనుంది. గడిచిన ప్రతి సంవత్సరం నాకో మైలురాయితో సమానం. నాపై చూపించే ప్రేమకు అందరికీ ఎలా కృతజ్ఞతలు చెప్పాలో కూడా తెలియడం లేదు. జీవితంలో ఎన్నో ఒత్తిడులు, ఎదురుదెబ్బలు, వైఫల్యాలు పరీక్షించినా నేను ఎప్పుడూ ఆగిపోలేదు. అన్నింటినీ ఎదుర్కొంటూనే ముందుకు సాగాను. అన్నింటినీ భరిస్తూ పడిలేచిన కెరటంగా మరింత ఉత్సాహంతో ముందుకు సాగిపోతూనే ఉన్నాను. పట్టుదలే నేను ఎంచుకున్న మార్గం. అదే నా బలం. స్టార్ హీరోగా ఎదిగిన ఈ ప్రయాణంలో ఎన్నో ఊహించని పరాజయాలు, పరాభవాలు ఎదుర్కొన్నాను.

'సినిమా రంగంలోనే కాదు మోటార్ రేసింగులోనూ ఎన్నో ఎదురెదెబ్బలు తగిలాయి. శారీకరంగా ఎన్నో గాయాలయ్యాయి. అక్కడ కూడా నేను ఎదగకుండా ఎంతోమంది కుట్రలు చేశారు. అవమానిస్తూ పరీక్షలు పెట్టారు. అవన్నీ తట్టుకుని ఇప్పుడు పతకాలు సాధించే స్థాయికి ఎదిగాను. ధైర్యంగా అడుగేస్తే జీవితంలో ఏదైనా సాధించొచ్చని నిరూపించాను. నా భార్య షాలిని లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ నా వెన్నంటే నిలిచింది. ఇక అభిమానుల ప్రేమ గురించి మాటల్లో వర్ణించలేను. మీ ప్రేమను ఎప్పుడూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకోలేదు. మిగతా హీరోల మాదిరిగా నేను ఎక్కువ సినిమాలు తీయకపోవచ్చు, మిమ్మల్ని ఎక్కువగా కలవకపోవచ్చు కానీ మీ ప్రేమను మాత్రం ఎప్పుడూ ఆస్వాదిస్తూనే ఉంటాను. 33 ఏళ్లుగా నా లోపాలను అన్నింటినీ అంగీకరిస్తూనే నన్ను భరిస్తూ వచ్చారు. మీతో ఎప్పటికీ నిజాయతీగా ఉండటానికి ప్రయత్నిస్తూనే ఉంటాను' అంటూ ఎమోషనల్ అయ్యారు అజిత్.

# 'రాంఝానా' మేకర్స్‌పై ధనుష్ ఆగ్రహం



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కి తమిళంతో పాటు తెలుగు, హిందీ ఇండస్ట్రీల్లోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. కథ నచ్చితే ఏ భాషలో అయినా ఏ డైరెక్టర్‌తో అయినా నటించేందుకు ఆయన సిద్ధంగా ఉంటారు. ఇటీవల 'కుబేర' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్నారు. మరోవైపు 'ఇడ్లీ కడై' తో త్వరలోనే మరోసారి ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో ధనుష్ హిందీలో నటించిన ' రాంఝానా ' చిత్రం ఆగస్టు 1న రిలీజ్ అయింది. 2013లో వచ్చిన ఈ మూవీ బాలీవుడ్‌లో ధనుష్‌కి డెబ్యూ మూవీ కావడం విశేషం. రొమాంటిక్ జోనర్‌లో వచ్చిన ఈ చిత్రానికి ఆనంద్ ఎల్.రాయ్ దర్శకత్వం వహించారు. ఇందులో ధనుష్‌కి జోడీగా సోనమ్ కపూర్ నటించింది. అయితే తాజాగా రీరిలీజ్ అయిన ఈ చిత్రానికి క్లైమాక్స్ మార్చేశారు మేకర్స్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆల్టర్నేట్ క్లైమాక్స్‌ని క్రియేట్ చేసి థియేటర్లలోకి తీసుకొచ్చారు. ఈ చర్యపై ధనుష్ తీవ్రంగా మండిపడ్డారు. ఓ నోట్ రూపంలో తన ఆవేదనని తెలియజేస్తూ ట్వీట్ చేశారు. ""రాంఝానా" చిత్రాన్ని ఏఐ సహాయంతో మారుస్తూ తిరిగి విడుదల చేయడమొక భయానక అనుభూతిని కలిగించింది. ఈ కొత్త ముగింపు ఆ సినిమా ఆత్మను పూర్తిగా తుడిచేసింది. ఇది నా స్పష్టమైన అభ్యంతరాన్ని పట్టించుకోకుండా జరిగిన పని. 12 సంవత్సరాల క్రితం నేను అంగీకరించిన సినిమా ఇదికాదు.

Printed ,Published and Owned by CHENGAPONGU SAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10. Telagarama varam ,Laximidevipally , Kothagudem -507101, Dist .Bhadradri kothagudem, Telangana. And Published At H No. DA-416 ,Babu camp ,chunchupalli (M) , Kothagudem -507101 ,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682 Call No.6302329046